neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 07 గురువారం మే 2026 సంపుటి : 15 సంచిక :358 పేజీలు 12 వెల : 5/-

## రైతులు ధైర్యం కోల్పోవద్దు..

- ఆత్మహత్యలకు అస్సలు పాల్పడవద్దు
- కాంగ్రెస్ పాలనలో వేయిమంది రైతులు మృతి
- వారందరికీ పదిలక్షల చొప్పన పరిహారం ఇవ్వాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్



# వడ్డెర కార్పొరేషన్ చైర్మన్‌గా గుంజ రేణుక నారాయణ

దేవరకొండ మాజీ జెడ్పీటీసీకి దక్కిన అరుదైన గౌరవం

ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు సీనియర్ మంత్రి జానారెడ్డికి డిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ లకు

ముఖ్యమంత్రి పిసిసి జిల్లా మంత్రులకు నల్లగొండ ఎంపీ

ఎమ్మెల్యే బాలు నాయక్ కి కృతజ్ఞతలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ జెడ్పీటీసీ గుంజ రేణుక నారాయణ ని రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ పదవి వరించింది. బుధవారం గాంధీభవన్ లో పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ ప్రకటించారు. పార్టీ పట్ల ఆమె చూపుతున్న విధేయత, నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి ప్రభుత్వం ఈ కీలక బాధ్యతను అప్పగించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాధారణ మహిళా కార్యకర్త స్థాయి నుండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన తనను గుర్తించి, ఇంతటి గౌరవప్రదమైన పదవిని అప్పగించినందుకు సంతోషంగా ఉందన్నారు. పదవుల కోసం కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించే వారికే కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని ఈ నియామకం ద్వారా మరోసారి



నిరూపితమైందని ఆమె పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నల్లగొండ జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి, అట్లూరు లక్ష్మణ్, నల్లగొండ ఎంపీ డిసిసి, ఎమ్మెల్సీలకు , కి ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వడ్డెర సామాజిక వర్గ అభివృద్ధి కోసం, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన వారందరికీ చేరవేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దేవరకొండ ప్రాంతానికి చెందిన నాయకురాలికి రాష్ట్ర స్థాయి పదవి దక్కడం పట్ల నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## జనాభా గణన సర్వేలో ప్రత్యేక నెంబర్ల కేటాయింపు

**అనపర్తి, మే 6, నీలగిరి వార్త**

మొబైల్ లో ప్రత్యేక యాప్ ద్వారా అనపర్తిలో జనాభా (ఇళ్ళ)గణన వేగంగా జరుగు తుంది. ఈసారి పేపర్ విధా నంలో కాకుండా తొలి సారిగా గణన డిజిటల్ విధానంలో నిర్వహిస్తున్నారు. ఎన్యు మరేటర్లు మండలంలో ఇంటి స్థితిగతులు, తాగునీరు, విద్యుత్, టాయిలెట్, ఇంట ర్నెట్, కేబుల్ కనెక్షన్, వాహన, కుటుంబ సభ్యుల వివరాలు సేకరిస్తు న్నారు. జనాభా లెక్కల కోసం ప్రత్యే కంగా నెంబర్ కేటాయించ డం జరుగుతుంది. ఒకే బిల్డింగ్ లో మూడు కుటుం బాలు నివాసం ఉంటే బిల్డింగ్ ఒకటే అయి నప్పటికీ ప్రతి కుటుంబానికి వేరే సెన్సస్ హౌస్ నెంబర్ ఇస్తున్నారు. అయితే 2021లోనే జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ వలన 2026లో జరుగు తున్నట్టు సమాచారం. కాగా ఈ కార్యక్రమంలో సచి వాలయ సెక్రటరీ అజయ్, మహిళా కానిస్టేబుల్ కర్రి కాంతం, సర్వే యర్ ఉమామహేశ్వరి తదిత రులు పాల్గొన్నారు.

## 9న బెంగాల్ కేబినేట్ ప్రమాణం

- సిఎం అభ్యర్థిపై బిజెపిలో సమాలోచనలు
- ప్రమాణస్వీకారానికి భారీగా ఏర్పాట్లు

**కోల్‌కతా,మే6 నీలగిరి వార్త**

పశ్చిమ బెంగాల్‌లో స్పష్టమైన ఆధిక్యం సాధించడంతో భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తుంది. ముఖ్యమంత్రిగా ఎవరు



బాధ్యతలు చేపట్టనున్నారనే అంశంపై పలువురి పేర్లు తెరపైకి వచ్చాయి.

...మిగతా 2 లో...

# కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ...

రైతు డిక్లరేషన్ ... ఓ బోగస్ పత్రం

- రైతులను వంచించిన రేవంత్, రాహుల్
- రైతు భరోసా ఎకరాకు 15 వేలు ఎందుకు ఇవ్వడం లేదు
- రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైంది
- కాంగ్రెస్‌కు పిండం పెడితేనే..రైతులకు న్యాయం
- బిఆర్ఎస్ హయాంలో ఠంచనుగా రైతుభరోసా ఇచ్చాం
- రైతు సంగ్రామ సదస్సులో కెటిఆర్ విమర్శలు



**వరంగల్,మే6 నీలగిరి వార్త**

రైతు డిక్లరేషన్ అనేది ఒక బోగస్ పత్రమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. డిక్లరేషన్ పేరిట రైతులకు చిత్తు కాగితం ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. డిక్లరేషన్ ఇచ్చిన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. హనుమకొండలో నిర్వహించిన రైతు సంగ్రామ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని సూచించారు. ...వివరాలు 2 లో...

# విజయ్‌కు తమిళ గవర్నర్ షాక్...

- 118 మంది ఎమ్మెల్యే మద్దతు తప్పనిసరి
- మద్దతు ఇచ్చే పార్టీల లేఖలు అవసరమని సూచన



- పూర్తి మెజార్టీ ఉంటే ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం
- గవర్నర్ విశ్వనాథ్‌తో భేటీలో విజయ్‌కు స్పష్టీకరణ
- నేటి ప్రమాణ స్వీకారంపై సందిగ్ధత

టీవీకే చీఫ్ విజయ్‌కు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్ షాక్ ఇచ్చారు. తగినంత మెజారిటీ చూపించలేకపోవడంతో విజయ్ ప్రభుత్వం ఏర్పాటుకు గవర్నర్ అనుమతి నిరాకరించారు. ప్రభుత్వం ఏర్పాటుకు 118 మంది ఎమ్మెల్యేలు తప్పనిసరని గవర్నర్ స్పష్టం చేశారు. దీంతో తక్షణం ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్ కొనసాగుతోంది.

## కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

- రాహుల్, రేవంత్‌లపై వ్యాఖ్యలు
- మంత్రి సీతక్క డిమాండ్

## సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు..!

- కార్పొరేట్ విద్యాసంస్థలు కోట్లు దండుకుంటున్నాయన్న కవిత
- ఫీజుల నియంత్రణకు చట్టం తీసుకురావాలని డిమాండ్
- హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ భూములు కొట్టేయాలని చూస్తున్నారని ఆరోపణ

విద్యా రంగంలో పెరుగుతున్న ఫీజుల దోపిడీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లా డుతూ... వీటిని నియం త్రించకపోతే రాష్ట్రవ్యాప్త పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు. విద్యాశాఖ బాధ్యతలు కూడా ముఖ్యమంత్రే చూస్తున్న ప్పటికీ, స్కూల్ ఫీజులు 50 నుండి 120 శాతం పెరిగినా పట్టించుకోవడం లేదని ఆమె విమ ర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మే నెలలోనే 'ఫీజుల నియంత్రణ చట్టం' తీసుకురావాలని డిమాండ్ చేశారు. తమిళ నాడులో ఉన్నట్లుగా శాశ్వత నియంత్రణ అధికా రిని నియమించాలని లేదా గుజరాత్ తరహాలో ప్రాథమిక, ఉన్నత విద్యలకు నిర్ణీత ఫీజుల పరిమితిని అమలు చేయాలని సూచించారు.



...వివరాలు 2 లో...



## ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

- 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచా
- రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- ఇప్పటికే 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ
- పౌరసరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి

2 లో



రైతులు ధైర్యం కోల్పోవద్దు..

- ఆత్మహత్యలకు అస్సలు పాల్పడవద్దు
- కాంగ్రెస్ పాలనలో వేయిమంది రైతులు మృతి
- వారందరికీ పదిలక్షల చొప్పన పరిహారం ఇవ్వాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

2 లో

## తెలంగాణ రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం...

- యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాల కోసం టాస్క్ ఆధ్వర్యంలో కేంద్రం ర్పాటు
- డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ంటెలిజెన్స్, మల్టీమీడియా రంగాల్లో శిక్షణ్యం
- మహిళల ఆర్థిక సాధికారతకు కుట్టు శిక్షణ కేంద్రాలు, గార్మెంట్స్ యూనిట్



- రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- మంథనిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

## నీలగిరివార్త సంపాదకీయం

# మమతా బెనర్జీ అహంకారం !

ప్రజాస్వామ్యంలో నిరంకుశంగా ఉంటామంటే కుదరదు. ప్రజలు ఎన్నుకుంటే నేతలు..లేదంటే అంతే సంగతులు. భారత ప్రజాస్వామ్యంలో ఎవరైనా రాజ్యాంగ బద్దంగా ఉండాల్సిందే. కాదూకూడదంటే... కుదరదు. ఇటీవల ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ముగిసి..ఫలితాలు కూడా వచ్చేశాయి, బెంగాల్లో బిజెపి అధికారం చేపట్టబోతోంది. తమిళనాడులో నటుడు విజయ్ స్థాపించిన టివికె పార్టీ అధికారం దక్కించు కుంది. ఇంతవరకు ఇవే పెద్ద మార్పులు. కేరళలో ఎల్‌డిఎఫ్ స్థానంలో యూడిఎఫ్ అధికారం కైవసం చేసుకుంది. అసోం, పాండిచ్చేరిల్లో పాత ప్రభుత్వాలే కొత్తగా కొలువుదీర బోతున్నాయి. ఈ క్రమంలో బెంగాల్లో గత పదేహేనేళ్ల మమతా బెనర్జీ పాలనలో అనేక అరాచకాలను చూశాం. తానూ బంగ్లాదేశ్‌లో లాగా ఓ దేశానికి రాణిని అని భ్రమిశారు. అడ్డూ అదుపులేకుండా ఆరాచకాలకు తెలేపారు. చొరబాటుదార్లకు గేట్లు తెరిచారు. ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇచ్చి వారిని పర్మినెంట్‌గా ఓటర్లను చేశారు. కానీ సర్ ప్రక్రియతో ఆమె ఆటలు సాగలేదు. అలాగే ఆమె తీరుతో ప్రజల్లో గూడుకట్టుకున్న ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఓట్ల రూపంలో తమ తీర్పును తెలిపారు. 95 శాతం మంది, అందులో మహిళల క్యూలు కట్టి మమతను ఓడించారు. ప్రజల తీర్పును గౌరవించాల్సిన మమతా బెనర్జీ తాను ఓడిపోలేదని, రాజీనామా చేయలనని, బిజెపి వందసీట్లు చోరీ చేసిందని దగుల్బాజీ మాటలు మాట్లాడారు. అసోం, బెంగాల్లో ఓట్ చోరీ జరిగిందని రాహుల్ కూడ వంతపాడారు. మరి తమిళనాడు, కేరళలో ఓట్ చోరీ ఎదుకు జరగలేదో రాహుల్ చెప్పాలి. రాహుల్ ఓట్ చోరీ పేరుతో ఇంకా నాటకాలు ఆడితే ప్రజలు క్షమించరని గుర్తించాలి. విపక్షనేత కూడా మతిభ్రమించి మాట్లాడడం అలవాటు చేసుకున్నారు. మమత బెనర్జీ తాను ఇండియాలో ఉన్న వెస్ట్ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేశానని అనుకోవడం లేదు. బంగ్లాదేశ్‌లాగా తనది కూడా స్వతంత్ర రాజ్యం అనుకుంటున్నారు. అందుకే రాజ్యంగం విలువ తెలియకుండా మాట్లాడుతున్నారు .ఆ రాజ్యంగమే ఆమెను 15 ఏళ్లపాటు సిఎంగా మోసిందని గుర్తించడం లేదు. ఓటమితో మమతలో అసహనం పెరిగింది. ఏం మాట్లాడాలో తెలియడం లేదు. రాహుల్ ఓట్‌చోరీని సీట్ల చోరీతో పోల్చి మాట్లాడారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల్లో బీజేపీ కుట్రలతోనే గెలిచిందని మమతా బెనర్జీ అంటున్నారు. బీజేపీకి ఈసీ ఏజెంట్‌గా మారిందని ఆక్షేపణ తెలిపారు. ఈ ఎన్నికలో ప్రధాన విలన్ ఎన్నికల సంఘమేనని విమర్శలు గుప్పించారు. 100పైగా సీట్లు లూటీ చేశారని, తాను ఎన్నికల్లో ఓడిపోలేదని చెప్పారు. అందువల్ల తాను రాజీనామా చేసే ప్రసక్తి కూడా లేదన్నారు. రాజ్‌భవన్‌కు వెళ్లనని, రాజీనామా చేయమని తనను ఎవరూ ఒత్తిడి చేయలేరని స్పష్టం చేశారు. పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాల అనంతరం తొలిసారి మీడియా సమావేశంలో మంగళవారం నాడు మమతాబెనర్జీ మాట్లాడుతూ..రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. రాజీనామా చేయకుంటే బర్తరఫ్ చేస్తారని అసోం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ గట్టిగానే హెచ్చరించారు. 15 ఏళ్లపాటు ఇవిఎంలతోనే మమత గెలిచారు. ఇప్పుడేమో ..ఈ ఎన్నికల్లో విలన్‌గా ప్రధాన ఎన్నికల కమిషనర్ వ్యవహరించారు. బెంగాల్‌లో ఈవీఎంలను లూటీచేశారని ఆరోపించడం చూస్తే మతి భ్రమించిందనే అనుకోవాలి. ఉద్దేశ్య పూర్వకంగానే ఒక ప్లాన్ ప్రకారం తనను ఓడించారని, ఎన్నికల కమిషన్‌ను దుర్వినియోగపరిచి బీజేపీ విజయం సాధించిందని, తన జీవితంలో ఎప్పుడూ ఇలాంటి ఎన్నికలు చూడలేదని కూడా చెప్పుకొచ్చారు. కౌంటింగ్ సెంటర్లలో టీఎంసీ కార్యకర్తలను కొట్టారని, తనను 'సీఆర్‌పీఎఫ్ గూండాలు' పొత్తికడుపులో తన్ని కౌంటింగ్ సెంటర్ నుంచి గెంటేశారని తీవ్రారోపణలు చేశారు. ఎస్ఐఆర్ నుంచి 90 లక్షల ఓట్లను తొలగించా రనీ, కోర్టుకు వెళ్లడంతో 32 లక్షల ఓట్లు చేర్చారని, టీఎంసీని ఓడించేందుకు అన్నిరకాలుగా ఎత్తుగడలు పన్ని 100 సీట్ల వరకూ బీజేపీ లూటీ చేసిందని విమర్శించారు. నిజానికి గతంలో మమతా బెనర్జీ పకడ్బందీగా ఇవన్నీ చేశారు. మమతను సుప్రీం కూడా చీవాట్లు పెట్టింది. అయినా ఆమెలో మార్పు రాలేదు. ఆమెను 15 ఏళ్లు భరించడమే ఎక్కువ. ఇలాంటి నేతలు ఉన్నందుకు సిగ్గుపడాలి. ఉమ్మడిగా పోరాటం కోసం తాను 'ఇండి' కూటమిలోనే తాను కొనసాగుతానని కూడా స్పష్టం చేశారు. అందుకేనేమో రాహుల్ కూడా ఆమె పట్ల సానుభూతి ప్రకటించారు. కేరళ, తమిళనాడు తప్ప అంతా ఓట్ చోరీ జరగిందని పాత ఆవుకథను మళ్లీ పదేపదే చెప్పారు. నిజానికి పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో పాలక పార్టీల, కూటములను ప్రజలు ఓడించి మార్పును కోరుకున్నారు. దేశంలో ఎక్కడా ఉనికిని పెంచుకోలేక పోయిన కాంగ్రెస్‌కు కేరళంలో గెలుపు కొత్త ఊరటనిచ్చేదిగా ఉంది. కేరళంలో వరుసగా రెండు తడవలు అసాధారణంగా గెలిచిన వామపక్ష ప్రజాతరా పెట్టిన టివికె పార్టీకి వందకుపైన సీట్లొచ్చాయి. మరికొందరిని కలుపుకొని ఆయనే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. మరి ఇక్కడ బిజెపి ఓటు చోరీ చేయలేకనా అన్నది మమతా బెనర్జీ చెప్పాలి. రెండేళ్ల కింద జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమి క్లీన్ స్వీప్ చేసింది. అంతలోనే డిఎంకెపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడానికి రాజకీయ సమీకరణాలు, సామాజిక అంలో, శాంతి భద్రతలను పరిరక్షించడంలో ఘోరంగా విఫలమైంది. బంగ్లాదేశ్ నుంచి అక్రమ చొరబాటు అంశాన్ని రాజకీయంగా ఉపయోగపెట్టుకుంది. ఇవన్నీ మరచిన మమత తానేదో పునీతురాలినని చెప్పుకోవడం, సిఎంగా రాజీనామా చేయనని ప్రకటించుకోవడం అహంకారంతో కూడిన అవివేకానికి నిదర్శనం. అలా చేస్తే బర్తరఫ్ చేయడం తప్ప మరోమార్గం ఉండదు.

# చందును బలి చేసింది ఎవ్వరు ?..

### సింగరేణి కోల్ బెల్ట్ భారత్ లో ఉందా లేక బంగ్లాదేశ్ లో ఉందా

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : గత సంవత్సరం మే 7వ తేదీన కర్రెగుట్ట లలో జరిగిన ఎన్కౌంటర్ లో 31 మంది మావోయిస్టులు మృతిచెందారు. మృతుల్లో అత్యధికంగా ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన వారు ఉండగా కొందరు తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఉన్నారు. వెలుగులోకి వచ్చిన 30 మంది మృతుల వివరాల కంటే ఎక్కువగా ధీరజ్, నీరజ్, డాక్టర్ రవి అలియాస్ సాధనపల్లి చందు పేరు సోషల్ మీడియా నుండి మొదలు మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకు ప్రచారంలోకి వచ్చింది. అసలు ఎవ్వరు చందు ములుగు జిల్లా కన్నెగూడం మండలం ఏటూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబంలో వెంకటేశ్వర్లు అన్నపూర్ణ దంపతుల రెండోవ కుమారుడు చందు. చందు చిన్నతనంలో తండ్రి వెంకటేశ్వర్లు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా తల్లి అన్నపూర్ణ కూలి పనులు చేస్తూ చందు అయిన సోదరుడును పెంచింది. పదోవ తరగతి వరకు చందు ములుగు జిల్లా మంగపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాడు. ఇంటర్ చదువు కోసం వరంగల్, ములుగు వంటి ప్రాంతాలను కాదని 2018లో మందమర్రి ప్రాంతానికి వచ్చి ఎలాంటి కౌన్సిలింగ్ ప్రతిపాదనలు లేకుండా వసతి గృహంలో ఉంటూ చదువుకోవడం మొదట ఇంటర్మీడియట్ సి.ఈ.సి లో మూడు నెలల అనంతరం ఎం.ఎల్టీలో చేరడం గమనార్హం. ఎం.ఎల్టీ చదువు పూర్తి చేసిన పిదప మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో అప్రెంటిస్ చేయడం తర్వాత భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో అప్రెంటిస్ తో పాటుగా చికిత్సలు చేయడం నేర్చుకున్నట్లు తెలుస్తోంది. భద్రాచలం నుంచి మహారాష్ట్ర వెళ్తున్నట్లు సోదరుడు, తల్లికి చెప్పిన చందు 2025 మే ఏడోవ తేదీన కర్రెగుట్టలో మృతి చెందినట్లు వారం రోజుల తర్వాత రెండు రాష్ట్రాల పోలీసుల ద్వారా తెలుసుకొని వెళ్లి చందు మృత దేహాన్ని స్వగ్రామానికి తెచ్చుకొని అంతక్రియలు నిర్వహించారు. 23 ఏళ్ల వయసు ఉన్న చందు ఆకుపచ్చ యూనిఫామ్, మెడలో స్టెతస్కోప్ వేసుకొని మరో చేతిలో ఎస్.ఎల్.ఆర్ రైఫిల్ పట్టుకొని ఉన్న ఫోటో సోషల్ మీడియాలో వైరల్ గా మారి పెద్ద చర్చగా మారింది.

### సింగరేణి కోల్ బెల్ట్ భారత దేశంలో ఉందా లేక బంగ్లాదేశ్ లో ఉందా?..

మావోయిస్టు ఉద్యమాలు సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో లేవు అంటూ ఓ వైపు దిగువ నుండి పై స్థాయి వరకు పోలీస్ అధికారులు చెప్పడం. మరోవైపు లొంగిపోయిన మావోయిస్టు పొలిట్ బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ రావు వంటి వారు స్పష్టంగా చెబుతున్న ఉద్యమానికి చందు లాంటి యువకులను ఎగుమతి చేసింది ఎవ్వరో సంవత్సరం గడుస్తున్న చెప్పే వారు లేరు. మరో వైపు చందు చదువుకున్న మందమర్రి ప్రాంతానికి చెందిన ప్రభుత్వ వసతి గృహం, అలాగే కళాశాలలో ఏకకాలంలో రెండు చోట్ల చందుకు సంబంధించిన పూర్తి వివరాలు మాయం కావడం మరో కొసమెరుపు. ఆపరేషన్ కగార్ అంతిమ యుద్ధం కాదు అంటూ కేంద్రం చెప్పకనేచేపుతున్న ఈ సమయంలో ఉద్యమం పేరిట యుద్ధానికి యువకులను ఎగుమతి చేసింది ఎవ్వరో చెప్పే బాధ్యత మన గౌరవ ప్రభుత్వానికి లేదా ?. చదువు కోసం మందమర్రికి వచ్చిన చందును ఉద్యమానికి ఉస్సిగొలిపింది ఎవ్వరో చందు మాతృమూర్తికి చెప్పాల్సిన బాధ్యత పాలకుల పై ఉంది. నిరుద్యోగం, పేదరికంతో బాధపడుతున్న దిక్కుమొక్కు లేని వారిని లక్ష్యంగా చేసుకుంటుంది ఎవ్వరో తెలిసేది ఎప్పుడు ? కోల్ బెల్ట్ మాఫియా లపై ఉక్కుపాదం మోపవలసిన అధికారులు, చర్యలు తీసుకోవాలని ఆదేశించాల్సిన పాలకుల మౌనం కారణంగా కోల్ బెల్ట్ లో పేదరికం, నిరుద్యోగం పెరిగి యువతలో ఉన్న అసహనం ఆగ్రహాజ్వాలగా మారుతుందని ఆ అగ్ని సెగలు ప్రభుత్వాలకు తగులుతాయి అని సింగరేణి మొత్తుకుంటుంది..

# కరోనా కన్నా డేంజర్ కాంగ్రెస్ పార్టీ...

రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఎందుకు ఇవ్వడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ జరిగిందా అని అడిగారు. రైతుకూలీలకు రూ.12వేలు ఇస్తామన్న హామీ ఏమైందని నిలదీశారు. అన్ని పంటలు బోనస్ ఇచ్చి కొంటా మన్నారని గుర్తుచేశారు. కౌలు రైతులకు ఎకరానికి రూ.14వేలు వస్తుందా అని ప్రశ్నించారు. పంటబీమా పథకం ఎక్కడకు పోయిందని అడిగారు. అసైన్డ్ భూములకు పట్టాలు ఎప్పుడిస్తారన్నారు. దుక్కిదున్నే రైతులను దారుణంగా వంచించారని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌ది మెగా రైతు మేళా కాదు.. దగా రైతు మేళా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కరోనా కంటే డేంజర్ అని సెటైర్ వేశారు. చెడ్డీ గ్యాంగ్ కంటే డేంజర్ కాంగ్రెస్ నాయకులు అని విమర్శించారు. డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని అన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో క్రమం తప్పకుండా రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ హయాంలో నాట్లు వేసే సమయంలో రైతుబంధు పడేదని గుర్తుచేశారు. కేసీఆర్ తీసుకొచ్చిన రైతుబంధు పథకాన్ని 12 రాష్ట్రాలు కాపీ కొట్టాయని తెలిపారు. గతంలో రైతులు పెట్టుబడి కోసం అప్పుల పాలయ్యే వారని గుర్తుచేశారు. రైతులకు 11 విడతలుగా రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలిపారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమయానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. ముక్కలు కొనకపోతే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వార్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతు బంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతున్నారని కెటిఆర్ విమర్శి ంచారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతు బంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవం త్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క - సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లూ చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపో యిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యూరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామీలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్న రేళ్లు అవుతున్నా ఒక్క హామీ కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాత లందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

## రైతులు ధైర్యం కోల్పోవద్దు..

వరంగల్,మే6నీలగిరి వార్త

రైతులు కాంగ్రెస్ నయవంచనకు బలికావద్దని.. గుండె ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతు సోదరులకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. రెండేళ్లలో రాబంధు రాజ్యం పోయి.. రైతుబంధు కేసీఆర్ రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతు సంగ్రామ సదస్సులో రైతుల పక్షాన నాలుగు తీర్మానాలు చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ రాబంధు పాలనలో వెయ్యి మందికిపైగా రైతులు చనిపోయారని.. రోడ్డున పడ్డ ఒక్కో రైతు కుటుంబానికి రూ.10లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు సంగ్రామ సదస్సులో చేసిన తీర్మానాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని కేటీఆర్ తెలిపారు.సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వరంగల్ వచ్చి భద్రకాళి అమ్మవారి మీద ఒట్టుపెట్టి రుణమాఫీ చేస్తానని అన్నాడని గుర్తుచేశారు. రేవఫీ చారానా.. టోపీ బారానా అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రుణమాఫీ పూర్తికాక రైతులు పురుగుల మందు తాగారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు, కమీషన్లు, ఎలో నిలిపారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆగమైన తెలంగాణను బాగుచేసింది బీఆర్‌ఎస్ అని తెలిపారు. రై కోట్లు ఖర్చుపెట్టిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ హయాంలో సాగు పెరిగి వరంగల్‌లో భూముల రేట్లు పెరిగాయని అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం వానల్లో, ఎండల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్సెట్టిపేట కొనుగోలు కేంద్రంలో గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనుకటి రోజులు వస్తున్నాయని వాపోయారు.

## సత్య నాదెళ్ల వంటి వాళ్లు ఇచ్చే విరాళాలకు కూడా లెక్కలు లేవు..!

ప్రైవేట్ స్కూళ్ల దోపిడీపై స్పందిస్తూ... గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా ప్రభుత్వం తక్షణమే జీవో విడుదల చేయాలని కవిత కోరారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం తిరుపతి రావు కమిషన్ వేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ స్కూళ్ల ధోరణిని అడ్డుకోవాలన్నారు. తల్లిదండ్రుల బలహీనతను ఆసరాగా చేసుకుని విద్యాసంస్థలు వ్యాపారం చేస్తున్నాయని, దీనికి రాజకీయ నాయకులే మద్దతుగా నిలవడం సరికాదని ఆమె అభిప్రాయపడ్డారు.ముఖ్యంగా హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ వ్యవహారంపై ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న ఈ స్కూల్‌లో ఏకంగా 120 శాతం ఫీజు పెంచడం దారుణమని మండిపడ్డారు. స్కూల్ కమిటీలో ఉన్న ప్రభుత్వ పెద్దలు అక్కడి 30 ఎకరాల భూమిని కొట్టేసే కుట్ర చేస్తున్నారని, సత్య నాదెళ్ల వంటి ప్రముఖులు ఇచ్చే విరాళాలకు లెక్కలు లేవని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి వెంటనే సమీక్ష నిర్వహించాలని, లేనిపక్షంలో అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని కవిత స్పష్టం చేశారు.

## కెటిఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

హైదరాబాద్,మే6నీలగిరి వార్త

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. కేటీఆర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు అహంకారానికి నిదర్శనమని సీతక్క పేర్కొన్నారు. వరంగల్ వేదికగా కెటిఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నిజానికి రైతులను బీఆర్‌ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. బీఆర్‌ఎస్ హయాంలో పూర్తి రుణమాఫీ జరగలేదు. నాలుగు విడతలతో రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు పరిహారం ఇవ్వలేదు. కానీ, ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చింది. కేసీఆర్ పంట బోనస్ హామీ నెరవేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం పంటలకు బోనస్ ఇస్తోంది. రైతు బంధు నిధుల్లో బీఆర్‌ఎస్ తీవ్ర జాప్యం చేసింది. మా ప్రభుత్వం 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు విడుదల చేసింది' అని మంత్రి సీతక్క తెలిపారు.ఫామ్ హౌస్ పాలనలో రైతులు నష్టపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి పనిచేస్తోంది. ప్రజల్లో తిరుగుతున్నాం.. ఫారిన్ టూర్లలో కాదు. సమ్మక్క-సారలమ్మ ఆలయంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేశారు. కమిషన్ల గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ప్రజలను తప్పుదారి పట్టించే వ్యాఖ్యలు మానుకోవాలి. లేకుంటే అదే ప్రజలు బుద్ధి చెప్తారు' అని సీతక్క వెల్లడించారు.

## ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

నీలగిరి వార్త హైదరాబాద్,మే6

ధాన్యం కొనుగోలు విషయంలో బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తూ.. రైతులను ఆందోళనకు గురిచేయడంపై పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు అంశంపై ప్రతిపక్షమైన బీఆర్‌ఎస్ పార్టీ గోబెల్స్ ప్రచారం చేసుగోలు చేస్తోంది. ఈ రబీలో రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగింది. దాదాపు 141 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిసూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్ల ను ఏర్పాటు చేశామని... బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆర్‌ఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దుష్టి సారించాలి






**- రైతును మరింత బలోపేతం చేసేందుకు రైతు వారోత్సవాలు**

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**

పెద్దపల్లి ప్రతినిధి, నీలగిరి వార్త,,

జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో బుధవారం నిర్వహించిన రైతు వారోత్సవ కార్యక్రమంలో ముఖ్యతిధిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతులను ప్రత్యామ్నా య పంటల వైపు ప్రోత్సహిస్తు న్నారని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో అంతర్ పంటల ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని తెలిపారు. గతంలో పెసర్లు, జొన్నలు, కందులు వంటి పంటలు పండించిన రైతులు ఇప్పుడు ఎక్కువగా వరి పంటపైనే ఆధారపడుతున్నా రని పేర్కొన్నారు. ఇది రైతులకు లాభదాయకం కాదని, పంట మార్పిడి చేపట్టి మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని సూచించారు. రైతులు ఆయిల్ పామ్ వంటి లాభదాయక పంటలను సాగు చేయాలని, భూమి సారాన్ని కాపాడేందుకు యూరియా వినియోగాన్ని తగ్గించాలని, పంట అవశేషాలను కాల్చడం మానుకోవాలని సూచించారు. మన నియోజకవర్గంలో కొంతమంది రైతులు ఎకరానికి రూ.1 లక్ష నుండి రూ.1.5 లక్షల వరకు ఆదాయం పొందుతున్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వరి వేస్తే ఉరే అన్న వారు కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం చేస్తున్న పనులను చూసి, సంక్షేమ పథకాలు చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారన్నారు. మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలని, ప్రస్తుతం ఆయిల్ ఫాంకు మం చి డిమాండ్ ఉందన్నారు. పె ద్దపల్లి నియోజకవర్గంలో రైసుమిల్లర్లను, అధికారులను ఒప్పించి రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కిలో కటింగ్ కూడా లేకుండా కొనుగోళ్లు జరిపిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో పది నుంచి పదిహేను కిలోల కటింగ్లు చేస్తూ మిల్లర్లు, ప్రజా ప్రతినిదు లు కు మ్మక్కయ్యారన్నారు. ఆ సమయంలోను తాను రైతుల పక్షాన పోరాడడం జరిగింద న్నారు. ఆరుగాలం కష్టపడి రైతులు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఉత్పత్తి చేసిన పంటలను అమ్ముకోవ టానికి వస్తే వారిని వంచించ డం ఎంతవరకు సమంజస మని ప్రశ్నించారు. తాను రైతు పక్షపాతినని, రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్న తనకు నేరుగా తెలియజేస్తే పరిష్కారం చేయడం జరుగు తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా య అధికారులు, మార్కెట్ చైర్మన్, డైరెక్టర్లు, పెద్దపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాపై జీరో టాలరెన్స్






**చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు--గోరక్షణ పేరుతో హింసకు పాల్పడవద్దు :**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

నీలగిరి వార్త,, గోదావరిఖని :

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ తెలిపారు.ఆవులు, దూడల అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం,వ్యక్తిగత దాడులకు పాల్పడడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అక్రమంగా పశువులను తరలించే వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ రోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ (వీహెచ్‌పీ యువజన విభాగం),రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, హిందూవాహిని, శ్రీరామ్ సేన,హిందూ యువవాహిని సభ్యులతో పశువుల అక్రమ రవాణా నిరోధంపై అవగాహన సమావేశం ని ర్వహించారు.ఈ సమావేశంలో చట్టపరమై న నిబంధనలు, తీసుకోవా ల్సిన జాగ్రత్తలు,పోలీస్ శాఖ చేపడు తున్న చర్యల గురించి వివరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 08 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గూడెం చెక్‌పోస్ట్ -- ఎన్‌హెచ్-63 రోడ్‌పై జన్నారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంద్రన్‌పల్లి వద్ద ఫారెస్ట్ చెక్‌పోస్ట్ కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రాపన్‌పల్లి చెక్‌పోస్ట్ జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంద్రారం చెక్‌పోస్ట్ (మంచిర్యాల--పెద్దపల్లి జిల్లాల సరిహద్దు) తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రేపల్లెవాడ చెక్‌పోస్ట్ బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బసంత్‌నగర్ టోల్‌గేట్ చెక్‌పోస్ట్ సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దుబ్బపల్లి చెక్‌పోస్ట్ సుల్తానాబాద్, గుంపుల ప్రాంతాల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రాత్రింబవళ్లు వాహనాలను తనిఖీ చేస్తున్నామని తెలిపారు.అదేవిధంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ అనుమానాస్పద వాహ నాలపై నిఘా ఉంచుతున్నామని చెప్పా రు.పశువులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా శిక్షార్హమైన నేరమని, ఇది మూగజీవాల పట్ల క్రూ రత్వానికి దారితీస్తుందని పేర్కొ న్నారు.ప్రభుత్వం మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం పశువుల రవాణాకు సంబంధి ంచిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రివెన్షన్ ఆఫ్ క్రూయెల్టీ టు యానిమల్స్ యాక్ట్,కౌ స్లాటర్ యాక్ట్,భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) చట్టాల కింద కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయనున్నట్లు హెచ్చరించారు.గోరక్షకుల పేరుతో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని దాడులు చేయడం, వాహనాలను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే మతపరమైన భావోద్వేగా లను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, వాస్తవాలు నిర్ధారించకుండా వాటిని పంచుకోవద్దని ప్రజలకు సూచించారు. ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే రామగుండం పోలీస్ క ంట్రోల్ రూమ్ నంబర్ 87126 56597, డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందిం చాలని కోరారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజలం దరూ ప్రశాంతంగా జీవించేలా, సామాజిక సామరస్యాన్ని కాపాడేలా, మూగజీవాల రక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తోందని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు,స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ భీమేష్, తాండూర్ సీఐ దేవయ్య,ఆర్ఐ పెద్దన్న,రమేష్, ఎస్ఐలు పాల్గొన్నారు.

# శ్రీ ఆది వరాహ ఆలయాన్నిపూర్తిస్థాయిలో అభివృద్ధి చేద్దాం.

**చైర్మన్ ముస్త్యాల దామోదర్.**

కమాన్ పూంనీలగిరి వార్త, మే 6.

కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహాస్వామి ఆలయాన్ని పూర్తిస్థాయిలో కలిసికట్టుగా అభివృద్ధి చేద్దామని ఆలయ కమిటీ చైర్మన్ ముస్త్యాల దామోదర్ అన్నారు. బుధవారం శ్రీ ఆదివార స్వామి ఆలయ సమావేశ మందిరంలో ఆలయ ఈవో కొసన కాంతరెడ్డి, అర్చకులు కలకుంట్ల వరప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆలయం యొక్క వంటగదిని పెంచేందుకు గతంలోనే తీర్మానం చేయడం జరిగిందని ఈవో కాంత రెడ్డి తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ ఆలయాన్ని,అభివృద్ధి చేద్దామని భక్తుల సౌకర్యార్థం చుట్టూ వేసిన రేకులు అసంపూర్తిగా ఉన్నాయని వాటిని పూర్తిస్థాయిలో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆదివారా స్వామి రోడ్డు నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి నిధులు విడుదల అయ్యేలా చేసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఆలయ ఆవరణలో డబ్బులు తీసుకొని టికెట్లు ఇవన్నీ పక్షంలో వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు. తాళ్ల భాగ్యశ్రీ (రొంపి కుంట) సాగి శ్రీనివాస్ రావు (నాగారం) మల్యాల మల్లేష్ (కమాన్ పూర్) పిల్లి రాజు పిల్లి పల్లె ( కమాన్ పూర్) బూస శ్రీనివాస్( కమాన్ పూర్) తీగల రాజయ్య (ములకలపల్లి) చాట్ల రాయమల్లు (కమాన్ పూర్) కొంతం శ్రీనివాస్ (కమాన్ పూర్) గాజుల శ్రీనివాస్ (గుండారం) కుందారపు శంకర్ (రొంపి కుంట) తిమ్మరాజు గిరిజ



--సంతోష్ కుమార్ (కమాన్ పూర్) అనవేన శ్యామల(జూలపల్లి) బొజ్జ సతీష్ (జూలపల్లి) తదితరులు పాల్గొన్నారు.

# రాంసింగ్ నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

**భవిష్యత్తు ఉన్న నాయకుడు రామ్ సింగ్**

**ప్రతి జన్మదినం ఆనందాలమయం కావాలి**

దేవరకొండ నీలగిరి వార్త

కాంగ్రెస్ పార్టీని తన కుటుంబం గా భావించి విద్యార్థి దశ నుండి ఎన్ ఎస్ యు ఐ ,యువజన కాంగ్రెస్, కొనసాగి కాంగ్రెస్ పార్టీ లో సుదీర్ఘకాలంగా విశిష్టమైన సేవలు అందిస్తున్న యువకుడు భవిష్యత్తు ఉన్న నాయకుడు కోర్ర రామ్ సింగ్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు . జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు.దేవరకొండ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రధాన అనుచరుడు కొర్ర రామ్ సింగ్ నాయక్ జన్మదిన వేడుకలు క్యాంపు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, జానీ యాదవ్ ,సురేష్ గౌడ్, ఉమామహేష్ యాదవ్ ,బిక్కు నాయక్ ,మల్లారెడ్డి ,సైదులు, వెంకటయ్య ,గణేష్, మైనంపల్లి మాజీ ఉపసర్పంచ్ వెంకటయ్య, తదితరులున్నారు.



# డీజీపీకి బొకే అందేస్తున్న ఓయూ స్టూడెంట్ నాయకులు.-

**నూతన డీజీపీని కలిసిన ఓయూ స్టూడెంట్ నాయకుడు: జి యుగంధర్.**

మునగాలప్రతినిధి నీలగిరి వార్త:మే 06

మునగాల:తెలంగాణరాష్ట్ర పోలీస్ నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను ఓయూ స్టూడెంట్ లీడర్ జి యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈసందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర పోలీస్ శాఖను సామర్థ్యవంతంగాముందుకు నడిపించాలని కోరారు. ప్రజల భద్రత,శాంతిభద్రతల పరిరక్షణలో మరింత మెరుగైన సేవలు అం దించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో పోలీసుల సహకారం అవసరమని క్యాంపస్ లల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో పోలీసుల పాత్ర కీలకమని తెలిపారు . నూతన డిజిపి సీవీ ఆనంద్ నాయకత్వంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో ఓయూ స్టూడెంట్ నాయకులు రమేష్, వెంకట్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

నీలగిరి వార్త, సూర్యాపేట:

మే నెల 12వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని భక్తాంజనేయ స్వామి ఆలయం వారి ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్రను సూర్యాపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల గుండా భక్తులు కోలాట భజన బృందాలతో పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొత్త ఆంజనేయులు, ప్రదాన అర్చకులు దరూరి రామానుజచార్యులు , అర్చకులు శ్రీధర్ ఆచార్యులు , భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - వ్యవసాయ హబ్ గా సూర్యాపేట జిల్లా

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నీలగిరి వార్త, సూర్యాపేట





రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది" అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పేర్కొన్నారు. 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా మార్కెటింగ్, అనుబంధ శాఖలు ఉద్యాన పట్టు పరిశ్రమ, పశు సమర్థక శాఖ ఆధ్వర్యంలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో మూడవ రోజు రైతులకు అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాగు విధానాలు మరియు ప్రభుత్వ పథకాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. రైతులకు సాగు పెట్టుబడి కోసం రైతు భరోసా, అకాల మరణం సంభవిస్తే కుటుంబానికి అండగా రైతు భీమా పథకాలను ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర కల్పించడంతో పాటు సన్న బియ్యం పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తూ ప్రోత్సహిస్తుందని అన్నారు. సూర్యాపేటలో నూతనంగా భూ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. భూసార పరీక్షల నివేదిక ఆధారంగా ఏ భూమిలో ఏ పంట వేస్తే అధిక దిగుబడి వస్తుందో వ్యవసాయ అధికారులు సూచిస్తారని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ మరియు ఖర్చు తగ్గింపులో భాగంగా నానో యూరియా వినియోగం పై రైతుల్లో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఒకే రకమైన పంటలు వేయకుండా, లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని కోరారు. రైతులను నిలువునా ముంచే నకిలీ విత్తనాల విక్రయదారుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని కలెక్టర్ హెచ్చరించారు. మండల స్థాయిలో టాస్క్ ఫోర్స్, పోలీసులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని, రైతులు కూడా గుర్తింపు పొందిన డీలర్ల వద్దే విత్తనాలు కొనుగోలు చేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.. సూర్యాపేట

మార్కెట్ లో మొక్కజొన్న పంట అమ్మకాలు చేసుకునేలా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న రోజుల్లో వరితో పాటు రైతులకు లాభసాటి తెచ్చే పంటలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, ఆయిల్ ఫామ్, కూరగాయల సాగుపై జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతుల కోసం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం రూ.5/– లకె భోజనం ఏర్పాటు చేసిన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీని కలెక్టర్ అభినందించారు.

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సన్న ధాన్యానికి రూ.500బోనస్, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులను ఇచ్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిది అని కొనియాడారు. సూర్యాపేట మార్కెట్లో మామిడి మార్కెట్ ఏర్పాటు కొరకు స్థల పరిశీలన చేస్తున్నారని త్వరలోనే పేట మార్కెట్ లో మామిడి మార్కెట్ ప్రారంభం కాబోతున్నట్లు వెల్లడించారు. సూర్యాపేటలో రూ.33 కోట్లతో నిర్మించి నిరుపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూరగాయల రైతుల కోసం రూ.31లక్షలతో మరమ్మతులు పూర్తి చేసి త్వరలోనే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదిగా ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, జాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, వెటర్నరీ డిడి శ్రీనివాస్, జిల్లా ఆర్టికల్చర్ అధికారి నాగయ్య, కెవికె సైంటిస్ట్ నరేష్ సెక్రెటరీ ముకురం, ఇతర జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరుహరీష్ రావు పర్యటనను జయప్రదం చేయాలి. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:, మే6



మునగాల:బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శాసనసభ పక్ష ఉప నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటనను పార్టీ నాయకులు కార్యకర్తలు జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ బుధవారంపత్రిక ప్రకటనలో తెలిపారు, గురువారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ నందు నిర్వహించనున్న బిఆర్ఎస్ పార్టీనియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారని, ఈ కార్యక్రమంలో భాగంగా కోదాడ వెళుతూ మార్గమధ్యలో గురువారం ఉదయం 10 గంటలకు మునగాల మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించడంతోపాటు మండలపరిధిలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకుని విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని, అనంతరంకోదాడ పట్టణంలో మధ్యాహ్నం జరగనున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారని ఆయన తెలిపారు, కావున మండల వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్థానికప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, హరీష్ రావు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని గురువారం ఉదయం మునగాల మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల నందు హరీష్ రావుకు ఘన స్వాగతం పలికి ఆయన పర్యటనను జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకువిజ్ఞప్తి చేశారు

# సీతానగరం గ్రామంలోఅంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శ్రీకారం: పడిశాలనాగరాజు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 6

మునగాల: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆయన చూపిన మార్గంలో యువత నడవాలని పడిశాల నాగరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా మునగాల మండలం సీతానగరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగంలో ప్రతి పేదవాడికి సరైన న్యాయం జరిగే విధంగా రూపొందించారని ఆయన రూపొందించిన రాజ్యాంగం ద్వారానే ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు పొందుతున్నారన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచి మార్గంలో నడవాలన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయమని విగ్రహ ఏర్పాటు కాకుండా ఆయన చూపిన మార్గంలో నడిచి భవిష్యత్తును నిలుపుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పుల్లూరీ ముత్యాలు, పుల్లూరి ఉపేందర్, శివాజీ, పరిశరములు, ఉదయ్, వినయ్ ,వెంకన్న, శివ, పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల ఐక్యతే హక్కుల సాధనకు మార్గం

నీలగిరి వార్త, సూర్యాపేట:

ఆర్టీసీ కార్మికులు అందరూ ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధన కోసం పోరాడాలని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వద్ధామ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్ లో ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యతే ప్రధాన ఆయుధమని ఆయన పేర్కొన్నారు.గతంలో కార్మికులకు అనేక ప్రయోజనాలు సాధించి పెట్టిన యూనియన్ తెలంగాణ మజ్దూర్ యూనియన్ అని అన్నారు. 40 శాతం జీతభత్యాల పెంపు, ఆర్టీసీని పూర్తిగా ప్రభుత్వంలో విలీనం చేయడం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం యూనియన్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు.ఇటీవల జరిగిన ఆర్టీసీ సమ్మె విజయవంతం కావడంలో మజ్దూర్ యూనియన్ మద్దతు కీలకమైందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన చర్చలు సానుకూలంగా ముగిశాయని, కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఆర్టీసీని సంపూర్ణంగా ప్రభుత్వంలో విలీనం చేయాలని, పాత పీఆర్సీ అమలు చేసి వచ్చే నెల నుంచే జీతాలు చెల్లించాలని, విధుల్లో మృతి చెందిన కార్మికుల కుటుంబ సభ్యులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం అవసరమైతే మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం. శంకర్, రాష్ట్ర కార్యదర్శి సుంకరి శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా కార్యదర్శి గోపారపు శ్రీనివాస్, గని, భాను, రవి, రమేష్, వెంకన్న, సావిత్రి, భాస్కర్, చెరుకు వెంకటయ్య, సునీత, రేణుక తదితరులు పాల్గొన్నారు.





# జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో 577-600 సాధించిన విద్యార్థిని

## విద్యార్థిని వంగాల మేఘన ను సన్మానించిన స్వర్ణకార సంఘం

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో విద్యను అభ్యసించిన వంగాల మేఘన ఇటీవల విడుదలైన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 557-600 మార్కులు సాధించింది. చందంపేట మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన వంగాల భవిష్యత్తు చారి స్రవంతి లసమార్తె వంగాల మేఘన అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల విద్యార్థినిని స్వర్ణకార సంఘం రాజీ కార్యదర్శి తాత పెరికేటి వీరాచారి అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణ స్వర్ణకార



సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినిని అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ స్వర్ణకార




సంఘం అధ్యక్షులు సిరిగిద్దే విఠలాచారి, మాజీ అధ్యక్షులు చొల్లేటి భాస్కరాచారి, కోశాధికారి కూరెళ్ల కృష్ణమాచారి, బొడ్డుపల్లి గోవిందా చారి, కొండోజు శ్రీనివాస చారి , చేపూరి భీష్మాచారి, చేపూరి జగన్ , కొండోజు ధనాచారి, కాసుల దయానంద్, ఇడికూడి బ్రహ్మాచారి, కాసుల దయానంద చారి, మాడం సత్యనారాయణ, పెరికేటి వీరాచారి, శ్రీరామోజు మోహన చారి, పెరికేటి శ్రీనివాస చారి,బుద్ధోజు కృష్ణమాచారి లు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బదిలీపై వెళ్తున్న దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ .రాము చౌహాన్

## ఈనెల 8న రిలీజింగ్ ఫంక్షన్

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా గత కొంతకాలంగా పనిచేసిన ఎస్ . రాము చౌహాన్ మలక్పేట హైదరాబాద్ డివిజన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈనెల 8 న, బ్రాంచ్ కార్యాలయంలో బదిలీ ఘన సన్మానం నిర్వహించనున్నట్లు బ్రాంచ్ వర్గాలు తెలిపాయి. దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ను అత్యున్నతమైన స్థానాలకు తీసుకపోవడంతో పాటు మంచి బిజినెస్ చేయడంలో ఆయన కృషి ఎంతో ఉందని, ఉద్యోగస్తులతో పాటు ఏజెంట్ల వ్యాపార అభివృద్ధికి ఎంతో కృషి చేశారని పలువురు అభిప్రాయపడుతున్నారు. బదిలీపై వెళ్తున్న మలక్పేట బ్రాంచ్ లో సైతం మరిన్ని విజయాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నారు.ఈ కార్యక్రమానికి ఉద్యోగులు ఎల్ఐసి ఏజెంట్లు శ్రేయోభిలాషులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.



# పిఏసిఎస్ చైర్మన్ గా గట్టుపల్లి నర్సిరెడ్డి

నాంపల్లి నీలగిరి వార్త మే 06:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా గట్టుపల్లి నర్సిరెడ్డి ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించారు పిఏసి ఎస్ నుండి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యము కొనుగోలు చేస్తూ రైతులకు సకాలంలో రుణాలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు రైతులకు సేవ చేయడము ఎంతో అదృష్టమని వారికి ఎలాంటి కష్టాలు ఎదురుకాకుండా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో రైతుల సంక్షేమ దేయంగా పనిచేయడం జరుగుతుందని సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ సొసైటీని మొదటి స్థానంలో ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు. చైర్మన్ ల పదవి కాలం గతంలోనే ముగియగా వారి పదవుకాలని మరోసారి పొడగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కరచర్ల మాజీ సర్పంచ్ రామచంద్రయ్య అన్న కొడుకు వివాహానికి హాజరైన

## ఎం. ఎస్. పి వికారాబాద్ జిల్లా నాయకులు గుట్ట కింది రవికుమార్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పెట్ మండలం

వికారాబాద్ ఫతే గార్డెన్ ఫంక్షన్ హాల్ లో కరచర్ల మాజీ సర్పంచ్ ఎమ్మార్పీఎస్ మండల సీనియర్ నాయకులు రామచంద్రయ్య అన్న కొడుకు వివాహ వేడుకలు పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జ్ చిట్టి గిద్ద కిష్టయ్య నవాబుపేట్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ, మాణిక్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

# పండుగ వాతావరణం కనిపించేలా కొడంగల్ పట్టణాన్ని ముస్తాబు చెయ్యాలి

## సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ జి.ముకుంద రెడ్డి

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ఈ నెల 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ పర్యటనలో భాగంగా వివిధ ఏర్పాట్లపై సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి కడ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేదిక, సభ, పార్కింగ్ ప్రాంగణం పరిధిలో ఎల్ ఇ డి స్క్రీన్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. సౌండ్ సిస్టమ్ లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. లైవ్ కవరేజ్ చేసే క్రమంలో డ్రోన్, వీడియో గ్రాఫర్లను ఏర్పాటు చేయాలనీ ఆయన అధికారులకు సూచించారు. కమిషనర్ తో పాటు సమాచార పౌర సంబంధాల శాఖ అదనపు సంచాలకులు జగన్,కడ అధికారి వెంకట్ రెడ్డి, ఆర్ఐఇ రాములు, డిపిఆర్ఓ చెన్నమ్మ, సంబంధిత అధికారులు ఉన్నారు.





# కమ్యూనిస్టు 30 సంవత్సరాల పాలనలో తీవ్ర హింసకు గురైన జాతీయవాదులు

## 15 సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో అనేకమంది బిజెపి కార్యకర్తలు బలిదానం అయ్యారు

### మోదీ నాయకత్వానికి దేశ ప్రజలు మరోసారి మద్దతు పలికారు

### వెస్ట్ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ విజయం : నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్



వెస్ట్ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో బీజేపీ విజయాలపై బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై దేశ ప్రజల్లో అపారమైన విశ్వాసం పెరిగిందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా ప్రజలు ఇండియా కూటమిని తిరస్కరించారని, భవిష్యత్తులో "కాంగ్రెస్ ముక్త్ భారత్" సాధ్యం కానుందని పేర్కొన్నారు. పెద్ద రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శించారు. వెస్ట్ బెంగాల్లో బీజేపీ విజయానికి అనేక మంది కార్యకర్తల త్యాగాలు కారణమయ్యాయని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు పాలనలో 30 సంవత్సరాల పాటు జాతీయవాదులు హింసకు గురయ్యారని, అదే విధంగా మమతా బెనర్జీ పాలనలో గత 15 సంవత్సరాల్లో అనేక మంది బీజేపీ కార్యకర్తలు బలిదానం అయ్యారని అన్నారు. బంగ్లాదేశ్ చొరబాటుదారులకు మమతా ప్రభుత్వం పూర్తి మద్దతు ఇచ్చిందని, దేశ సమగ్రతకు భంగం కలిగే విధంగా వ్యవహరించిందని ఆరోపించారు. హిందూ పండుగలపై, ముఖ్యంగా కాళీమాత ఉత్సవాలపై అనేక ఆంక్షలు విధించారని, సరిహద్దుల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయకుండా అడ్డుకున్నారని విమర్శించారు. బెంగాల్ విజయం కేవలం అక్కడి ప్రజల విజయం మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా జాతీయవాద భావజాలానికి వచ్చిన విజయమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాలు మరియు బీజేపీ కార్యకర్తల ధైర్యసాహసాలను అభినందించాల్సిన అవసరం ఉందన్నారు. అస్సాంలో వరుసగా మూడోసారి, పుదుచ్చేరిలో రెండోసారి బీజేపీ ఆధ్వర్యంలోని ప్రభుత్వాలు రావడం డబుల్ ఇంజన్ ప్రభుత్వాల అభివృద్ధి ఫలితమేనని తెలిపారు. ఇదే తరహాలో తెలంగాణలో కూడా త్వరలో బీజేపీ అధికారంలోకి వస్తుందని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు..

# అభివృద్ధి పనుల పై డిప్యూటీ కమిషనర్,జోనల్ కమిషనర్ లతో పి ఎ సి చైర్మన్ గాంధీ సమీక్షా సమావేశం..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..


శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కార్యాలయంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన , జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి లతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో తెలంగాణ రాష్ట్రం లోనే అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతం, అత్యధిక ట్రాఫిక్ ప్రాంతం అని కాలనీ వాసులు ట్రాఫిక్ ఇబ్బందులకు గురవుతున్నారు అని, లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేస్తే ప్రజలకు మేలు జరుగునని గాంధీ తెలియచేసారు. అపర్ణా హిల్ పార్క్ నుండి గంగారాం చెరువు వద్ద హనుమాన్ దేవాలయం వద్ద జాతీయ రహదారికి కలిపే లింక్ రోడ్డు పనులు ,ముంబాయి జాతీయ రహదారి(ఎన్ హెచ్ 65) బి హెచ్ ఈ ఎల్ కల్వర్టు నాల నుండి శ్రీ దేవి థియేటర్ రోడ్డుకు కలిపే లింక్ రోడ్డు పనులను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన లింక్ రోడ్ల ను త్వరితగతిన పూర్తి చేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించాలని, ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినది. ఈ లింక్ రోడ్లు పూర్తి చేయడం వలన ప్రజలకు ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.చందానగర్ , బొటానికల్ గార్డెన్ వద్ద రోడ్డు ప్రమాదల నివారణ కై ప్రథమ ప్రాధాన్యత గా ఫూట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టాలని , ఫూట్ ఓవర్ బ్రిడ్జి లు చేపడితే రోడ్డు దాటే వృద్ధులకు, విద్యార్థులకు, ప్రజలకు, పాదచారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయి అని పి ఎ సి చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగినది .అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలుసమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ఐ ఎ ఎస్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా



అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడాలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చే చెరువుల సుందరికరణ చేపట్టాలని పటేల్ చెరువు, గంగారాం చెరువు, అలీ తలాబ్ చెరువు, చాకలి వాని చెరువు, గోపి చెరువులను సుందరికరణ చేసి అభివృద్ధి చేయాలని ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని, గుర్రపు డెక్క తొలగించాలని,రాబోయే వర్షాకాలం లోపు అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ చేపట్టాలని, నాలల పూడిక తీత తీయాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని భవానిపురం నాల విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. కాలనీ లలో పార్క్ ల అభివృద్ధి పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని ,ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని పి ఎ సి చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని గాంధీ తెలియచేసారు.దీని పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐ ఎ ఎస్ సానుకూలంగా స్పందించడం జరిగినది.

# వడదెబ్బ, వేడి సంబంధిత అత్యవసర పరిస్థితులనునివారించడానికి ఏఐజి హాస్పిటల్స్, బంజారా హిల్స్ "బీట్ ది హీట్"




హైదరాబాద్ నీలగిరి వార్త ..

తెలంగాణలో తీవ్రమైన వేసవి పరిస్థితులు నెలకొని, ఇటీవల హైదరాబాద్సహా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 44ఽజ కంటే ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో, వడదెబ్బ, వేడి సంబంధితఅనారోగ్యాలు, ముందస్తు హెచ్చరిక సంకేతాలు, ప్రథమ చికిత్స మరియు నివారణ చర్యలపై పౌరులకు అవగాహనకల్పించే లక్ష్యంతో ఏఐజి హాస్పిటల్స్, బంజారా హిల్స్ "బీట్ ది హీట్" అనే భారీ ప్రజాఅవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. అడపాదడపా వర్షాలు ఉరుములతో కూడినవర్షాలు తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, వడదెబ్బ ఒక తీవ్రమైన ప్రజారోగ్య సమస్యగాకొనసాగుతున్నందున అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని వాతావరణ హెచ్చరికలు నొక్కిచెబుతున్నాయి.భారతదేశంలో పెరిగినవడదెబ్బ, అస్తవ్యస్తవర్షపాతం అధిక వాతావరణ వైవిధ్యంతో తరచుగా ముడిపడి ఉండే ఎల్ నినో సరళినివాతావరణ నిపుణులు నిశితంగా గమనిస్తున్న సమయంలో ఈ ప్రచారం ప్రారంభమైంది. సీజన్ముందుకు సాగే కొద్దీ వేడి మరియు అస్తవ్యస్త వర్షపాత సరళికి సిద్ధంగా ఉండాలని తెలంగాణకు కూడా సలహా ఇవ్వబడింది.ఈ కార్యక్రమం యొక్కఆవశ్యకత గురించి ఏఐజి హాస్పిటల్స్ ఛైర్మన్ డాక్టర్ డి. నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ అవగాహన ఉంటే నేరుగాప్రాణాలను కాపాడగల వైద్య అత్యవసర పరిస్థితులలో వడదెబ్బ ఒకటి. చాలా మంది ఇప్పటికీవేడి సంబంధిత అనారోగ్యాన్ని కేవలం డీహైడ్రేషన్ లేదా అలసటగా భావిస్తారు, కానీ వాస్తవానికి, ఇది మెదడు, గుండె, మూత్రపిండాలు మరియుఇతర కీలక అవయవాలను వేగంగా ప్రభావితం చేయగలదు. ప్రమాద సంకేతాలను ముందుగానేగుర్తించి, బలహీనంగా ఉన్న కుటుంబ సభ్యులను రక్షించుకుని, మొదటి కొన్ని నిమిషాల్లోనే సరైన చర్యలుతీసుకునేలా ప్రజలకు సహాయం చేయడమే మా లక్ష్యం అని అన్నారు.శరీరం తనఉష్ణోగ్రతను నియంత్రించుకునే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు వడదెబ్బ తగులుతుంది.ఇది సాధారణ జ్వరం లాంటిది కాదు. జ్వరంలో శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ ఇంకా పనిచేస్తూనే ఉంటుంది; వడదెబ్బలో, ఆ వ్యవస్థ విఫలం కావడం మొదలవుతుంది. శరీర అంతర్గత ఉష్ణోగ్రతప్రమాదకరంగా పెరిగేకొద్దీ, అది మానసిక స్థితిలో మార్పులు, మూర్ఛలు, కుప్పకూలిపోవడం, బహుళ అవయవాల నష్టానికికారణం కావచ్చు. ప్రముఖ ఆరోగ్య సంస్థల వైద్య మార్గదర్శకాల ప్రకారం, చికిత్సలో ఆలస్యంజరిగితే మెదడు, గుండె, మూత్రపిండాలు మరియు కండరాలను వేగంగా దెబ్బతీసే వైద్య అత్యవసర పరిస్థితిగావడదెబ్బను గుర్తించారు. దీని వైద్యపరమైన తీవ్రతను వివరిస్తూ ఏఐజి హాస్పిటల్స్బంజారా హిల్స్, డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్నల్ మెడిసిన్ అయిన డాక్టర్ ప్రవీణ్ కుమార్ కొప్పుల ఇలా అన్నారు, వడదెబ్బతో ఉన్న అతిపెద్ద సమస్య ఏమిటంటే, ఇది తరచుగా ఎలాంటి లక్షణాలు లేకుండా ప్రారంభమవుతుంది. ఒక వ్యక్తి మొదట అసాధారణంగా అలసటగా, తల తిరిగినట్లుగా, వికారంగా అనిపించవచ్చు, లేదా తలనొప్పి మరియు కండరాల నొప్పులు రావచ్చు. వీటిని సాధారణంగా అలసటగా కొట్టిపారేస్తారు. కానీ శరీరం తనను తాను చల్లబరచుకోలేనప్పుడు, లక్షణాలు చాలావేగంగా తీవ్రమవుతాయి. గందరగోళం, అసాధారణ ప్రవర్తన, మాట ముద్దగా రావడం, స్పృహ కోల్పోవడం, ఆగకుండా వాంతులు చేసుకోవడం, మూర్ఛలు రావడం, లేదా తీవ్రమైన వేడి ఉన్నప్పటికీ చెమట పట్టకపోవడం వంటి వాటిని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు. ఇవి మెదడు మరియు కీలక అవయవాలు ఒత్తిడికి గురవుతున్నాయని తెలిపే ప్రమాద సంకేతాలు. ఆ సమయంలో ఇంట్లో వేచి ఉండటంలేదా కేవలం విశ్రాంతితోనే వ్యక్తి కోలుకుంటాడని భావించడం ప్రమాదకరం.వడదెబ్బ నుండి వడదెబ్బ వరకు జరిగే పరిణామక్రమాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ఈ ప్రచార కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలలో ఒకటి. వేడి సంబంధిత అనారోగ్యాలు కండరాల నొప్పులు, డీహైడ్రేషన్, అధిక చెమట, బలహీనత, తల తిరగడం లేదా తలనొప్పితో ప్రారంభం కావచ్చు. దీనిని నిర్లక్ష్యం చేస్తే,ఈ పరిస్థితి తీవ్రమై వడదెబ్బకు దారితీయవచ్చు. దానివల్ల వ్యక్తి గందరగోళానికి గురవడం, చంచలంగా ఉండటం, మగతగా ఉండటం, స్పృహ కోల్పోవడం లేదా మూర్ఛలు రావడం వంటివి సంభవించవచ్చు. శరీరాన్ని చల్లబరచడంలో , చికిత్స చేయడంలో ఆలస్యం చేస్తే మూత్రపిండాల వైఫల్యం, గుండె సంబంధిత సమస్యలు, కాలేయ పనితీరులో లోపం, కండరాల క్షీణత మరియు మెదడుకు గాయం వంటి ప్రమాదాల సంఖ్య పెరుగుతుంది. శరీరం ఎంత ఎక్కువ సేపు వేడిగా ఉంటే తీవ్రమైన సమస్యలులేదా మరణం సంభవించే అవకాశం అంత ఎక్కువగా ఉంటుంది. ప్రథమ స్పందన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఏఐజి హాస్పిటల్స్, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి మరియు సీనియర్ కన్సల్టెంట్అయిన డాక్టర్ ఇమ్రాన్ షరీఫ్ ఇలా అన్నారు, "వడదెబ్బ తగిలినప్పుడు,మొదటి కొన్ని నిమిషాలు చాలా కీలకమైనవి. వైద్యసహాయం ఏర్పాటు చేస్తూనే, వెంటనే శరీరాన్ని చల్లబరచడం ప్రారంభించడం అత్యంత ముఖ్యమైనచర్య. ఆ వ్యక్తిని నీడలోకి లేదా ఎయిర్ కండిషన్ ఉన్న ప్రదేశానికి తరలించండి, అదనపు దుస్తులను తొలగించండి, చల్లటి నీటిని లేదా తడి గుడ్డలను అద్దండి, విసనకర్రతో విసరండి, మెడ, చంకలు, గజ్జల చుట్టూ ఐస్ ప్యాక్లు లేదా చల్లటి టవల్స్ ఉంచండి. ఒకవేళ ఆ వ్యక్తికి పూర్తి స్పృహ ఉంటే, చిన్న చిన్న గుక్కల నీరు లేదా ఓరల్ రీహైడ్రేషన్(నోటి ద్వారా ద్రవాలను) ఇవ్వవచ్చు. కానీ ఒకవేళ ఆ వ్యక్తి గందరగోళంగా, మగతగా, వాంతులు చేసుకుంటూ, లేదా స్పృహకోల్పోయి ఉంటే, గొంతులో అడ్డుపడే ప్రమాదం ఉన్నందున నోటి ద్వారా ఏమీ ఇవ్వవద్దు. అంబులెన్స్ రాకముందే శరీరాన్ని చల్లబరచడం ప్రారంభించాలి, ఎందుకంటే వడదెబ్బలో శరీరాన్ని చల్లబరచడమే అసలైన చికిత్స.తీవ్రమైన వేడి సమయంలో కొన్ని వర్గాల వారికి ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది. వీరిలో వృద్ధులు, శిశువులు మరియు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బహిరంగ ప్రదేశాలలో పనిచేసేవారు, ట్రాఫిక్ సిబ్బంది, క్రీడాకారులు, ఒంటరిగా నివసించేవారు,మరియు మధుమేహం, అధిక రక్తపోటు, మూత్రపిండాల వ్యాధి, ఊబకాయం, నాడీ సంబంధిత అనారోగ్యం లేదా గుండె సంబంధిత వ్యాధులు ఉన్నారు. మూత్ర విసర్జనను పెంచే మందులు (డైయూరెటిక్స్), కొన్ని రకాల రక్తపోటు మందులు, మానసిక వ్యాధుల మందులు, లేదా చెమట మరియు శరీరంలో నీటి శాతాన్ని ప్రభావితం చేసే మందులు తీసుకునే వ్యక్తులు కూడా ఎక్కువ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, వేడిమి గుండె సంబంధిత వ్యాధులు మరియు మధుమేహం వంటి అంతర్లీన అనారోగ్యాలను తీవ్రతరం చేస్తుంది, మరియు వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు వడగాలుల సమయంలోఅధిక ప్రమాదాలను ఎదుర్కొంటారు.గుండె జబ్బుల రోగులలో ఉన్న ప్రమాదాన్ని వివరిస్తూ, ఏఐజి హాస్పిటల్స్ బంజారా హిల్స్ కార్డియాలజీడైరెక్టర్ డాక్టర్ వర్ష కిరణ్ ఇలా అన్నారు, తీవ్రమైన వేడి గుండెపై అదనపు భారాన్నిమోపుతుంది. శరీరాన్ని చల్లబరచడానికి గుండె ఎక్కువ రక్తాన్ని పంప్ చేయాల్సి ఉంటుంది మరియు డీహైడ్రేషన్ (శరీరంలో నీటి శాతం తగ్గడం) రక్త పరిమాణాన్ని మరింత తగ్గించి, గుండెపై పని భారాన్ని పెంచుతుంది. కరోనరీ ఆర్టరీ వ్యాధి, గుండె వైఫల్యం, అధిక రక్తపోటు, లయ లోపాలు ఉన్న రోగులకు, లేదా మూత్రవిసర్జనను పెంచే మందులు (డైయూరెటిక్స్) మరియు రక్తపోటు మందులు తీసుకుంటున్న వారికి, ఇది తల తిరగడం, తక్కువ రక్తపోటు, గుండె దడ, గుండె వైఫల్యం మరింత తీవ్రమవడం, లేదా తీవ్రమైన గుండె సంబంధిత సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. గుండె జబ్బుల రోగులు తీవ్రమైన వేడి ఉండే సమయాలకు దూరంగా ఉండాలి, వారి వైద్యుడు సలహా ఇచ్చినట్లుగా శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలి, వైద్యుడిని సంప్రదిం చకుండా మందులు మానకూడదు, మరియు వేడి వాతావరణంలో ఛాతిలో అసౌకర్యం, ఆయాసం, స్పృహ కోల్పోవడం, లేదా అసాధారణమైన అలసట వంటివి కనిపిస్తే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలి."బీట్ ది హీట్ ప్రజా అవగాహన ప్రచారంలో భాగంగా, ఏఐజి హాస్పిటల్స్, బంజారా హిల్స్ ప్రతి ఇంటివారు పాటించగల సులభమైన నివారణ చర్యలపై దృష్టి సారిస్తుంది. వీటిలో క్రమం తప్పకుండా నీరు త్రాగడం, దాహం వేసే వరకు వేచి ఉండకపోవడం, ఉదయం చివరి భాగం నుండి మధ్యాహ్నం వరకు నేరుగా ఎండ తగలకుండా చూసుకోవడం, లేత రంగు మరియు గాలి ఆడే దుస్తులు ధరించడం, బయట టోపీలు లేదా గొడుగులు ఉపయోగించడం, తరచుగా విశ్రాంతి తీసుకోవడం, తీవ్రమైన వేడి సమయంలో తీవ్రమైన వ్యాయామం చేయకుండా ఉండటం, కుటుంబంలోని వృద్ధుల యోగక్షేమాలు తెలుసుకోవడం, తీవ్రమైన వేడిలో మద్యం మరియు అధిక కెఫిన్కు దూరంగా ఉండటం, మరియు పిల్లలను, పెంపుడు జంతువులను పార్క్ చేసిన వాహనాల్లో ఎప్పుడూ ఒంటరిగా వదిలి పెట్టకుండా చూసుకోవడం వంటివి ఉన్నాయి.మధుమేహం, అధిక రక్తపోటు, గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులు ఉన్నవారు మరియు వృద్ధులు వడగాలుల సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని ఆసుపత్రి సూచిస్తోంది. వారు లక్షణాలను నిశితంగా గమనించుకోవాలి, అత్యవసర సంప్రదింపుల నంబర్లను అందుబాటులో ఉంచుకోవాలి, మందులను సురక్షితంగా నిల్వ చేసుకోవాలి, మరియు గుండె లేదా మూత్రపిండాల సమస్యల కారణంగా ద్రవపదార్థాల తీసుకోవడంలో ఏవైనా పరిమితులు ఉంటే వారి వైద్యుడిని సంప్రదించాలి.బీట్ ది హీట్ (వేడిని జయించండి) చొరవలో భాగంగా ప్రజల్లో అవగాహన శిబిరాలు, వైద్యుల నేతృత్వంలోని ప్రసంగాలు, విద్యా సామగ్రి, మీడియా ప్రచారం, సామాజిక భాగస్వామ్యం, వేడి సంబంధిత అనారోగ్యాలను గుర్తించడం వాటికి స్పందించడంపై ఆచరణాత్మక మార్గదర్శకాలు ఉంటాయి. ఈ ప్రచారం యొక్కప్రధాన సందేశం చాలా సులభం: వడ దెబ్బను నివారించవచ్చు, కానీ ప్రజలు ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి, సకాలంలోస్పందిస్తేనే ఇది సాధ్యంఅని తెలిపారు

# ఉపాధి కూలీలకు కూల్ వాటర్ డబ్బాలు పంపిణీ

ఎండ తీవ్రత నేపథ్యంలో గ్రామపంచాయతీ చొరవ -- కూలీల హర్షం

**నీలగిరి వార్త , వాంకిడి, మే 6, 2026:**

వాంకిడి మండలం కిరిడి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు ఉప సర్పంచ్ కొట్రంగి సాగర్ బుధవారం కూల్ వాటర్ డబ్బాలను పంపిణీ చేశారు. వార్డు మెంబర్ అంబారావు, సేండే కమలాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో పని ప్రదేశంలో కూలీలు దాహంతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు గ్రామపంచాయతీ అధికారులు ఈ ఏర్పాటు చేసినట్లు ఉప సర్పంచ్ సాగర్ తెలిపారు. తీవ్ర ఎండల దృష్ట్యా కూలీలకు నీరు అందించడం తమ బాధ్యతగా భావించి చల్లటి నీటి డబ్బాలను అందజేసినట్లు పేర్కొన్నారు.పని ప్రదేశంలో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ అధికారులు సహాయం అందించడంతో కూలీలు హర్షం వ్యక్తం చేశారు...



# కల్వచర్లలో ఈశ్వరమ్మ జయంతి

**కమాన్ పూర్ నీలగిరి వార్త మే 6.**

సద్గురు శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం సద్గురు శ్రీ సత్య సాయి బాబా మాతృమూర్తి శ్రీమతి ఈశ్వరమ్మ వర్ధంతి సందర్భంగా సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రెండు నిరుపేద కుటుంబాలకు "అమృత కలశాలు" పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని సత్యసాయి భజన మండలి అధ్యక్షులు నూక రమేష్ వాణి నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు గంట వెంకటరమణ రెడ్డి , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్ , యువజన కాంగ్రెస్ నాయకులు మర్కొండ సంతోష్ గౌడ్ పాల్గొని, సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈశ్వరమ్మ సేవా స్ఫూర్తిని అనుసరిస్తూ సమాజంలో నిరుపేదలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.



# కటింగ్ లేకుండా దాన్యం కొనుగోల్లు చేయాలి

చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్.

**కొడిమ్యాల, నీలగిరి వార్త మే6**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని నాచుపల్లి గ్రామంలో బుధవారం రోజున చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవి శంకర్ మాట్లాడుతూ..రైతుల సమస్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రస్తుత ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. రైతుల తరఫున ధాన్యం కొనుగోళ్లు తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జిపిఎస్ మరియు ఆన్లైన్ విధానాలను వెంటనే రద్దు చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం "ఒక్క గింజ కూడా మిగలకుండా కొనుగోలు చేస్తాం" అని ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. నెల రోజులుగా రైతులు ధాన్యం కుప్పలు వేసుకుని ఎదురుచూస్తున్నా కొనుగోలు జరగడం లేదని, అకాల వర్షాల వల్ల ధాన్యం నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై కూడా ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కటింగ్ లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.సవాల్ విసిరి, కొండగట్టు అంజన్న వద్ద ప్రమాణం చేయాలని పిలుపునిచ్చారు. తాను ప్రమాణం చేయడానికి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారని ఆరోపిస్తూ, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడకుండా అడ్డంకులు సృష్టిస్తోందని అన్నారు. క్వింటాల్‌కు 7--8 కిలోల వరకు కటింగ్ జరుగుతోందని, దీనివల్ల రైతులకు భారీ నష్టం జరుగుతోందని చెప్పారు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వం తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసిందని గుర్తుచేశారు.రైతు పక్షపాతి ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని, ధాన్యం కొనలేని ప్రభుత్వం కొనసాగడానికి అర్హత లేదని తీవ్రంగా విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు ద్రోహి ప్రభుత్వమని ఆరోపిస్తూ, ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించాలని, రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాఖ్యలతో చొప్పదండి రాజకీయాల్లో ఉద్రిక్తత మరింత పెరిగింది.వారి వెంట దీ=ూ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, కొడిమ్యాల మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బల్కం మల్లేష్ యాదవ్, మాజీవీూజలు సురుగు శ్రీనివాస్, గడ్డం చంద్రమోహన్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, నాయకులు కొత్తూరు స్వామి, రాచకొండ చంద్రమోహన్,బైరి వెంకటి, పర్లపెల్లి అఖిల్, డి. నర్సయ్య, శ్రావణ్,మోహన్, సాగర్ రావు, తదితర నాయకులున్నారు..



# నాగర్ కర్నూల్ -- ట్రాఫిక్ సిగ్నల్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ ఎమ్మెల్యే





**నాగర్ కర్నూల్ : నీలగిరి వార్త మే6**

నాగర్ కర్నూల్ టౌన్‌లో శ్రీపురం రోడ్డుపై, గవర్నమెంట్ హాస్పిటల్ సమీపంలో నూతన ట్రాఫిక్ సిగ్నల్ ప్రారంభం జిల్లా ఎస్పీ, స్థానిక ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి చేతుల మీదుగా సిగ్నల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో డీఎస్పీ బుర్రి శ్రీనివాసులు, ఎస్సై గోవర్ధన్, ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ఇది కీలకమని అధికారులు పేర్కొన్నారు రద్దీ ప్రాంతంలో ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యమని తెలిపారు వాహనదారులు ట్రాఫిక్ సిగ్నల్స్‌ను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి రూల్స్ ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక ప్రజలు సహకరిస్తేనే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అధికారులు స్పష్టం

# నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది





అకాల వర్షంతో తడిసిన ప్రతి గింజను కొనుకోలు చేస్తాం

రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్.

**నీలగిరి వార్త , గోదావరిఖని :**

రామగుండం నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసిపోవడంతో బుధవారం రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అంతర్గాం మండలంలోని అంతర్గాం టి టి ఎస్, పొట్యాల, మద్దిర్యాల, సోమనపల్లి, బ్రాహ్మణపల్లి, కుక్కల గూడూరు గ్రామాల్లో పర్యటించి సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తడిసిన ధాన్యానికి సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు నమోదు చేసి, రైతులకు తగిన సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి నష్టాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పొల్యూషన్ నివారించాలి

బి టి పి ఎస్ పరిసర ప్రాంత ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

నివారణ చర్యలు తీసుకోవాలి

లేని పక్షంలో న్యాయ పోరాటం : సామాజిక కార్యకర్త కర్నె రవి

**భద్రాద్రి కొత్తగూఢె నీలగిరి వార్త మే : 06**






మణుగూరు పినపాక మండలాల సరిహద్దులో నిర్మించిన బిటిపిఎస్ వల్ల తీవ్ర వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, తద్వారా పంటలు పండక రైతాంగం తీవ్ర సంక్షేపాన్ని ఎదుర్కొంటుందని తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని మణుగూరు సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నె రవి డిమాండ్ చేశారు. రెండు మండలాల్లో తీవ్ర కాలుష్యం ఏర్పడుతుందని, నది జలాలు గోదావరి కాలుష్యం అవుతుందని, ఇండ్లలో బూడిద దుమ్ము దూళి పేరుకు పోతుందని గత కొన్ని రోజుల క్రితం మణుగూరు మాజీ జెడ్పిటిసి పాల్వాంచ దుర్గ ఇచ్చిన ఫిర్యాది మేరకు, బుధవారం పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు బయ్యారం గ్రామంలో పర్యటించారు. దమ్మకపేట చిక్కుడు గుంట బయ్యారం గ్రామంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులను కర్నే రవి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు వివరించారు. గోదావరి నది జలాలు పశుపక్షాదులకు జలచరాలకు రైతంగం తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని రవి అధికారులకు వివరించారు. సాంబాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన యాష్ ప్లాంట్ వల్ల గాలి వచ్చినప్పుడు బూడిద పైకి లేచి గ్రామంలోకి విస్తరించి, పిల్లలకు దుమ్ము చేరుతుందని ఫలితంగా ప్రజలకు శ్వాసకోష, చర్మం వ్యాధులు వస్తున్నాయని, అయినప్పటికీ బీటీపీఎస్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన అన్నారు. స్పందించిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఏఈ అజయ్ ఈ విషయం పట్ల ఉన్న తాధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు.

# కొండాయి వంతెన నిర్మాణ పనులలో వేగం పెంచాలి





- మంత్రి దనసరి అనసూయ సీతక్క.

**నీలగిరి వార్త ములుగు ప్రతినిధి :**

కొండాయి వంతెన నిర్మాణ పనులలో వేగం పెంచాలని, నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నిర్మిస్తున్న కోట్ల రూపాయల నిధులతో వంతెన నిర్మిస్తుందని తెలిపారు. యుద్ధ ప్రతిపాదికన వంతెన నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలన్నారు. జూన్ - జూలై నాటికి ప్రజలకు వంతెన అందుబాటులో ఉండే విధంగా చూడాలని, వరద ప్రవాహం గ్రామం లోకి పోటెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని వాటికి సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొండాయి గ్రామస్తులు సు రక్షిత ప్రాంతాలలో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణం వెల్ఫేర్ పోర్టును కార్మికులు సద్వినియోగం చేసుకోవాలి.






**కోటగిరి, మే 6, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో కార్మిక శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈ నెల ఒకటో తేదీ నుంచి 10వ తేదీ వరకు భావన నిర్మాణ కార్మికుల సమావేశాలను నిర్వహిస్తూ వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు ప్రభుత్వం అందించే పథకాలను అవగాహన కల్పిస్తున్నామని బుధవారం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన దాకా సహాయ అధికారి నరేందర్ రాజుగారు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు అధ్యక్షత వహించగా కార్మిక శాఖ సహాయ అధికారి నరేంద్ర రాజుగారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కార్మిక శాఖ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరుస్తూ వారికి అనేక ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందని కార్మికులు సహజ మరణం చెందిన కార్మిక కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం, యాక్సిడెంట్ ద్వారా మరణం పొందిన కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయంతో పాటు భవన నిర్మాణ బోర్డులో సభ్యులుగా చేరిన పదవ తరగతి పాస్ అయిన వారి కి నాక్ మరియు ఏటీసీ ద్వారా వృత్తిలో నైపుణ్యం కల్పిస్తూ వారికి విదేశాలకు ఉపాధి కోసం పంపిస్తూ కార్మిక శాఖ బాధ్యతగా లక్షల రూపాయల వేతనాల్ని కూడా ఇప్పించడం జరుగుతుందని. భవన నిర్మాణ కార్మికుల కుటుంబ సభ్యులు కాన్పులకు 30 వేల రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని రెండు పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం ఇవ్వడం జరుగుతుందని, భవన నిర్మాణ కార్మికులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమానికి విశిష్టాధితులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వై .ఓమయ్య హాజరై కార్మికులు సభ్యత్వ నమోదులో ఎదుర్కొంటున్న సమస్యలు వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు రావలసిన లబ్ధిని పెంచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పి సుధాకర్, ఏవిఠల్ గౌడ్ ఏఐటీయూసీ మండల కార్యదర్శి నల్ల గంగాధర్ నాయకులు ప్రసాద్, నీలి శంకర్, వీరేశం,రాజు, చాకలి రాజు, తదితరులు పాల్గొన్నారు..

# గంజాయి విక్రయదారుల పై ప్రత్యేక పోలీస్ బృందం దాడి అరెస్టు







**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమ్మదగిన సమాచారం మేరకు చెక్కపల్లి రోడ్లోని పెద్దమ్మ గుడి సమీపంలో గంజాయి విక్రయం జరగనున్నట్లు తెలిసి, ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటు చేసి దాడి నిర్వహించబడింది. మధ్యాహ్నం సుమారు 12:40 గంటలకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ బృందం, అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు1. జ డ్ ల నాగరాజు (50 సంవత్సరాలు), నాంపెల్లి గ్రామం 2. వడిచర్ల జాన్ ప్రతాప్ రెడ్డి (60 సంవత్సరాలు), నాంపెల్లి గ్రామంఅని గుర్తించారు. వారి వద్ద నుండి:160 గ్రాముల గంజాయి (అంచనా విలువ రూ. 8,000/-) ఒక మొబైల్ ఫోన్ ఒక హీరో ఎఖీ డీలక్స్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక విచారణలో నిందితులు వేములవాడకు చెందిన ఒక వ్యక్తి వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసి, కొంత వినియోగించి, మిగిలినదాన్ని విక్రయించడానికి ప్రయత్నించినట్లు ఒప్పుకున్నారు.ఈ ఘటనపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగించ బడుతుంది .వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత మాదక ద్రవ్యాల నియంత్రణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల గురించి ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయగలరు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి. అని డీఎస్పీ తెలిపారు ఇచట సీఐ వీరప్రసాద్ ఎస్ఐ పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

# అమరుల త్యాగాలు వృధా కావు

**దోపిడీ , అసమానతలు లేని రాజ్యం కమ్యూనిస్టు తోనే సాధ్యం**

**మాలి జనార్దన్ రెడ్డి ,మాలి పురుషోత్తం రెడ్డి వర్ధంతి సభలో రంగన్న**



**నీలగిరివార్త /మే 6/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**

అమరులు త్యాగాలు ఎన్నడూ వృధా కావు అని దోపిడి అసమానతలు లేని రాజ్యం కమ్యూనిస్టు తోనే సాధ్యమని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మొలక పట్నం గ్రామంలో సిపిఎం సీనియర్ జిల్లా నాయకులు మాలి జనార్దన్ రెడ్డి 21వ వర్ధంతి, మాజీ జెడ్పిటిసి మాలి పురుషోత్తం రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాలి జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయులుగా పని చేస్తూ ప్రజల పక్షాన నిలబడి పోరాడిన వ్యక్తి అన్నారు . ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి కమ్యూనిస్టులో ఉంటూ ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. మాలి పురుషోత్తం రెడ్డి ఎన్నో సంవత్సరాలు మండలంలో ఎన్నో ఉద్యమాలు చేసి ప్రజల పక్షాన రైతుల పక్షాన నిలబడి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేశారన్నారు ఆయన లేని లోటు నియోజకవర్గ వ్యాప్తంగా కనిపిస్తుందన్నారు ఇరువురు సమ సమాజం రావాలని, స్వేచ్ఛగా బ్రతికే వ్యవస్థ కావాలని, ఎన్నో ఉద్యమాలు చేశారన్నారు. ధనవంతులైనప్పటికీ సమాజంలో పేద ప్రజల కోసం ఉన్న సంపదను ఖర్చు చేశారన్నారు. నిరంతరం సమస్యల పరిష్కారం కోసం అంకితభవంతో పోరాటాలు చేశారన్నారు. కూలీల రాజ్యం, సోషలిజం రావాలని చేసే పోరాటాల్లో ముందు ఉండి నడిచారన్నారు. వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పోరాటాల్లో నిలవాలన్నారు. వారి ఆశయాలు సాధించినప్పుడే వారికి ఘన నివాళులు అన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎర్రజెండా పట్ల చిన్నచూపులు చూస్తున్నారని అది వారి అమాయకత్వం అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండా పాలన నడుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం కులమతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను మభ్యపెడుతూ పరిపాలన సాగిస్తుందన్నారు. దేశంలో సామాన్యుడు జీవనం సాగించే పరిస్థితి లేదన్నారు. దేశ సంపదను దోచి కార్పొరేటు శక్తుల చేతుల్లో పెడుతున్నారన్నారు. రాష్ట్రంలో పాలకుల విధానాల వల్ల పాలన అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో అన్యాయం, అక్రమాలు, దోపిడీలు, చేసేవారు, అబద్దాలు చెప్పి మోసపూరిత వాగ్దానాలు చేసేవారు గెలుస్తున్నారన్నారు. అబద్ధాలు చెప్పే, మోసం చెప్పేవారిని ప్రజలు నమ్ముతున్నారు. వాస్తవాలను అర్థం చేసుకోవడానికి ప్రజలకు కొంత సమయం పడుతుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వాస్తవాలు చెపుతుండటం వల్ల ప్రజలు అర్థం చేసుకోవడం లేదన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఓట్లు సీట్లు రాకపోయినా ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందన్నారు. సంతలో సరుకుల ఓట్లు కొనుక్కుని అన్యాయంగా రాజ్యం ఏలితే ఎంతో కాలం ఉండదని చివరికి న్యాయమే గెలుస్తుంది అన్నారు. అందుకే కమ్యూనిస్టు న్యాయమైన పోరాటాలు చేస్తుందన్నారు.రాష్ట్రం దేశం సుఖ సంతోషాలతో ఉండాలంటే కమ్యూనిస్టు పార్టీ తో సాధ్యమవుతుంది అన్నారు. జనార్దన్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి జానయ్య లాంటి నాయకుల త్యాగాలు వృధా కావన్నారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పాదురు శశిధర్ రెడ్డి ,రవి నాయక్, ,రేమిడాల పరశురాములు, చోగాని సీతారాములు, పోలేబోయిన వరలక్ష్మి, పాల్వాయి రామ్ రెడ్డి,మాలి రమేష్ రెడ్డి, రెండు శ్రీనివాస్ , పాదూరి గోవర్ధన, రెమిడాల బిక్షం, క్రాంతి, శీలం సైదులు ,శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి ,బొమ్మగాని వెంకటయ్య, మద్దిరాల సత్తిరెడ్డి, ఎల్లయ్య ,లింగయ్య, పిఎన్ఎం నాయకులు పుట్టల సైదులు, మండల నాయకత్వం తదితరులు పాల్గొన్నారు.

## పలు రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పరిధిలోని పలు రైస్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ మిల్లింగ్ సక్రమంగా జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించిన విప్ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మిల్లర్లు నిబంధనలు పాటించాలని స్పష్టం చేసిన ఆది శ్రీనివాస్ తూకాల్లో తేడాలు వచ్చినా, రైతులను ఇబ్బంది పెట్టినా చర్యలు తప్పవని హెచ్చరిక అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు ఇచ్చట వేములవాడ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రొండి రాజు రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల గంగరాజు మాజీ జడ్పీటీసీ నాగం కుమార్ ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోహినేని కరుణాకర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు





## బీమా ఉంటే కుటుంబానికి భరోసా

**ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.40 లక్షల చెక్కు**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన చందుపట్ల విద్యాసాగర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆయన తీసుకున్న ప్రమాద బీమా పాలసీ కుటుంబానికి ఆర్థిక అండగా నిలిచింది బీమా పాలసీ ఆధారంగా రూ.40 లక్షల చెక్కును ఎస్బిఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్ రహీం షేక్ మరియు బ్యాంకు అధికారులు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా అబ్దుల్ రహీం షేక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బీమా తీసుకోవాలని సూచించారు తక్కువ ప్రీమియంతో అధిక భద్రత పొందే అవకాశం ఉందని తెలిపారు సంవత్సరానికి రూ.3,000 చెల్లించి రూ.60 లక్షల వరకు ప్రమాద బీమా కవరేజ్ పొందవచ్చని వివరించారు రోడ్డు ప్రమాదాలు మాత్రమే కాకుండా విద్యుత్ షాక్ వరదలు పాముకాటు వంటి ప్రమాదాలకు కూడా ఈ బీమా వర్తిస్తుందని పేర్కొన్నారు ప్రమాదవశాత్తు మరణం మాత్రమే కాకుండా పూర్తి పాక్షిక వైకల్యాలు అవయవ నష్టం వంటి పరిస్థితుల్లో కూడా పరిహారం అందుతుందని చెప్పారు అదనంగా అంబులెన్స్ ఖర్చులు పిల్లల విద్యా సహాయం వంటి ప్రయోజనాలు కూడా ఈ బీమా ద్వారా లభిస్తాయని తెలిపారు వైకల్య తీవ్రతను బట్టి 25 నుంచి 100 శాతం వరకు పరిహారం అందుతుందని వెల్లడించారు ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ భూక్య దేవ్ సింగ్ సౌమ్య రవికుమార్ అంబాల సుమన్ కార్తీక్ పాల్గొన్నారు




## విద్యార్థులకు వరంగా నూతన బుక్ స్టాల్

**తక్కువ ధరల్లో పాఠ్యపుస్తకాలు - స్థానికులకు సౌకర్యం**

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ముల్కనూర్ రోడ్డులో ఎస్బీఐ బ్యాంక్ సమీపంలో "సూజాత బుక్ స్టాల్ అండ్ జనరల్ స్టోర్స్"ను గురువారం ఘనంగా ప్రారంభించారు ఎల్కతుర్తి సర్పంచ్ మునిగడప లావణ్య ఎస్సై నర్సింహారావు ఎంఈఓ చదువుల సత్యనారాయణ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాతూరి చంద్రమొగిళి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్టాల్‌ను ప్రారంభించారు అంబాలా ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బుక్ స్టాల్‌లో విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు నోటుబుక్స్ మరియు విద్యాసంబంధిత సామగ్రి తక్కువ ధరలకు అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు ముఖ్యంగా మండలంలోని విద్యార్థులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించారు కార్యక్రమంలో పాల్గొన్న వారు బుక్ స్టాల్ విజయవంతం కావాలని ఆకాంక్షించారు మండల ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న ఉపాధ్యక్షులు చిర్ర ఉదయచందర్ రామోజు సతీష్ చారి ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి నిరంజన్ కోశాధికారి కందుకూరి మహేష్ కార్యదర్శులు కొలిపాక శ్రీనివాస్ జూపాక శ్రీనివాస్ బొంకూరి వంశీ కర్రె తిరుపతి నరేష్ బెజంకి ఎర్రొల్ల రాజబాబు అడ్డూరి అనిల్ ఎర్రొల్ల సతీష్ చిలుముల ప్రమోద్ కంచర్ల సదానందం అడ్డూరి శ్రీకాంత్ కిష్టయ్య రాజేశ్వర్ రావు తదితరులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# లోకక్షేమం కోసం వైభవంగా మహాకుంభాభిషేకం

## అన్నపురెడ్డిపల్లి గ్రామం ఆధ్యాత్మిక మహోత్సవంతో కళకళలాడింది

**అన్నపురెడ్డిపల్లి,మే 6, నీలగిరి భర్త న్యూస్:**

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ బాలాజీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మహాకుంభ సంప్రోక్షణ మరియు ప్రాణ ప్రతిష్ఠా మహోత్సవాలు ఘనంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి,ఈ పవిత్ర కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి దివ్య ఆశీస్సులతో, ప్రత్యక్ష పర్యవేక్షణలో జరిగి భక్తులకు అపూర్వమైన ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించాయి,స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రత్యేక శ్రద్ధతో ఈ మహోత్సవాన్ని నిర్వహించగా,రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ సమేతంగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు సమర్పించారు,వేదమంత్రాల నినాదాల మధ్య అర్చకులు నిర్వహించిన అభిషేకాలు, హోమాలు భక్తులను భక్తిరసంలో ముంచెత్తాయి,మహానస శ్రీ మహాలక్ష్మి, శ్రీ సుదర్శన నారసింహ స్వామి విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ కూడా ఎంతో వైభవంగా జరిగింది,ఈ వేడుకలకు నీటిపారుదల అభివృద్ధి సంస్థ (౧+×ణజ) ఛైర్మన్ మువ్వ విజయ్ బాబు, జిల్లా కలెక్టర్ అంకిత్, డీసీసీ అధ్యక్షురాలు దేవీ ప్రసన్న తదితర ప్రముఖులు హాజరయ్యారు,వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక కాంతితో మెరిసిపోయింది, భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం చేకూరాలని ఆకాంక్షించారు.





# ముత్తారంలో మొక్కజొన్న రాశి దగ్ధం -క్షేత్రస్థాయిలో పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ

**ముదిగొండ, నీలగిరి వార్త,మే 6.**

ముదిగొండ మండలంలోని ముత్తారం గ్రామ పరిసరాల్లో జరిగిన మొక్కజొన్న రాశి దగ్ధ ఘటనకు అధికారులు స్పందించారు. సమీపంలోని వనంవారి కిష్టాపురం గ్రామానికి చెందిన రైతు షేక్ ఖాసిం కౌలుకు తీసుకున్న ఐదు ఎకరాల్లో పండించిన మొక్కజొన్నను రాశులుగా పోసి ఉంచగా, పక్క పొలాల నుంచి వ్యాపించిన మంటల కారణంగా సుమారు 200 క్వింటాళ్ల ధాన్యం అగ్నికి ఆహుతైంది. ఈ ఘటనతో రైతుకు భారీ నష్టం వాటిల్లింది.సమాచారం అందుకున్న వెంటనే అడిషనల్ కలెక్టర్ శ్రీజ ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బాధిత రైతును కలిసి జరిగిన నష్టాన్ని తెలుసుకుని, పూర్తి వివరాలను నమోదు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఘటనపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, నష్టపోయిన రైతుకు సాధ్యమైనంత త్వరగా సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించి న్యాయం జరిగేలా కృషి చేస్తామని చెప్పారు.ఈ పరిశీలనలో తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ అధికారి సరిత, ఎంపీవో కిషోర్, సొసైటీ సీఈవో వీర ప్రసాద్, ఆర్ఐ కళ్యాణి, జిపిఓ బాలకృష్ణ, ముత్తారం–కిష్టాపురం సెక్రెటరీలు రాంబాబు, శ్రీను, ఏఈఓ రవి, సంబంధిత గ్రామాల సర్పంచులు, కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# లబ్ధిదారులకు చెక్కులు, బాధితులకు భరోసా- కమల రాజు పర్యటన.

**ముదిగొండ,నీలగిరి వార్త,మే 6.**

ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో మాజీ జెడ్పీ చైర్మన్, మధిర ఇంచార్జ్ లింగాల కమలరాజు పాల్గొన్నారు. ముందుగా కమలాపురం గ్రామంలో బొజ్జ వినోద్ (లేటు) కుమారుడు భూపతి వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.తరువాత పమ్మి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే వద్దిరాజు రవిచంద్ర సిఫారసుతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. అలాగే బాణాపురం గ్రామానికి చెందిన చిర్రా లింగయ్యకు తాత మధు సిఫారసుతో మరో చెక్కును ఇచ్చారు.ముత్తారం గ్రామంలో ఇటీవల అకాల మరణం చెందిన తాళ్ల సందీప్ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గుండెల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని కూడా పరామర్శించి, పార్టీ తరఫున అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మండలానికి చెందిన పలువురు నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# నర్సంపేట లో అట్టహాసంగా హిందూ ధర్మ సమ్మేళనం .

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం రోజున స్థానిక నర్సంపేట రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన హిందూ ధర్మ సమ్మేళనం సాయంత్రం ఘనంగా జరిగిందిఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి వక్త గా శ్రీశ్రీశ్రీ సద్గురు మహదేవ్ గురూజీ ముఖ్య వక్త గా శ్రీ కాంచం రమేష్ మహిళా వక్తగా నవతా సీనియర్ జర్నలిస్ట్ విచ్చేసి వారి వారి సందేశాన్ని దేశములో ప్రతి భారతీయుడు సైనికుడవ్వాలని కుటుంబములో తల్లి తండ్రులు పిల్లలకి సంప్రదాయములు చెప్పాలని ఆలయ దర్శనం చేసుకోవాలని ప్రకృతి ని కాపాడాలని ప్లాస్టిక్ వాడకూడదను వారి వారి యొక్క సందేశాన్ని యువత పెడు దారులు పట్టకుండా వారిలో దేశ భక్తి పెంపొందించే విధంగా ఉండాలని అతిథులు చెప్పారు సభకు ప్రారంభములో ఆ సంస్థ అధ్యక్షులు సింగిరికొండ మాధవ శంకర్ స్వాగత ఉపన్యాసం చేసి సభా విహాయవంత్తానికి కారకులైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు, మున్ముందుగా వికాస తరశీగిని నర్సంపేట శాఖ వారిచే శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము చేశారు, అతిథులచే గోపూజ తులసి పూజ సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి చిన్నారుల నాటకము ప్రహ్లాద నారసింహ రాక్షస సంహారా ఘట్టం మహాద్భుతంగా పండిశీచారు, అతిథుల మార్గదర్శన అనంతరం అన్న ప్రసాద వితరణ సన్మానములుతో మహాదేవ్ గురూజీ వారితో దృశ్య మాలికలు ఫోటోలు దిగినారు, గౌరవాధ్యక్షులు మోతే సమ్మిరెడ్డి పాలబోయిన మురళీధర్గారు హిందూ ధర్మ సమ్మేళన సమితి సమస్త సభ్యుల ఆధ్వర్యంలో సదస్సు ఘనంగా పూర్తి అయినది, చివరగా కాచం. రమేష్ నవతా జర్నలిస్ట్ వారి నినాదం ప్రమాణం సభ అంత కూడా దద్దరిలినది ఓ హిందూ బంధువులారా రండి కదలి రండి కడపలోపలే కులం గడప దాటితే హిందువులం అనే నినాదం చెప్పారు, నర్సంపేట నెక్కొండ రోడ్డు లో ఉన్న రెడ్డి ఫంక్షన్ హాల్ చిన్నారులు విద్యార్థులు, పెద్దలు మహిళలతో హాలు అంత అయిదు వేల మందితో మహిళలు పెద్దలు ఎరుపు పసుపు రంగు చీరలు ధరించి సభా ప్రాగానం అంత కూడా భారతీయత చాటుకుశీది.



# శివనగర్ 35వ డివిజన్‌లో కార్పొరేషన్ సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.

## పార్క్, కమ్యూనిటీ హాళ్లు,ప్రైమరీ పాఠశాల, సీసీ రోడ్లు, సీసీ డ్రైనులు ప్రారంభం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శివనగర్ 35వ డివిజన్ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు నిర్వహించడంతో పాటు పూర్తైన పనులను ప్రారంభించారు. పుప్పాల గుట్ట, బ్యాంకు కాలనీలో సుమారు 80 లక్షల కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్, సెంట్రల్ లైటింగ్, సీసీ కెమెరాలు, గ్రీనరీ, ప్రహరీ గోడలతో కూడిన పార్క్‌ను ప్రారంభించారు.
అలాగే 40 లక్షల రూపాయల వ్యయంతో పాడి మల్లారెడ్డి నగర్‌లో కమ్యూనిటీ హాల్ ప్రారంభించగా, 20 లక్షల రూపాయలతో మైసయ్య నగర్‌లో పాఠశాలను ప్రారంభించారు. అదనంగా 45 లక్షల రూపాయలతో బూడిగా జంగళ కమ్యూనిటీ హాల్ మరియు శివనగర్ స్మశానవాటిక పనులకు శంకుస్థాపన చేశారు.ఇంకా 95 లక్షల రూపాయలతో లక్ష్మి గణపతి కాలనీ, పుప్పాల గుట్ట, శివనగర్ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ మాట్లాడుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధరరావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆదేశాల మేరకు పూర్తి అయిన పనులను ప్రారంభించడం, కొనసాగుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఇట్టి అభివృద్ధి పనులకు సహకరించిన కొండా దంపతులకు ప్రతేయక అభినందనలు తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిపిసిసి కొత్తపెల్లి శ్రీని వాసు ,డివిజన్ అధ్యక్షులు రేణికుట్ల శివ, కాంగ్రెస్ నాయకలు శ్రీరాం రాజేష్, , కొత్తూరి రాజు, రాగి బ్రమ్మచారి,గడ్డం సుధాకర్ కాగితోజు సోమయ్య,వడగం అనిల్ లింగారెడ్డి,అప్పికట్ల చిరంజీవి డి. పూర్ణ, పురేల్లి సతీష్, సుదాం సందీప్,దార మనోజ్, నంద్రు రామ రావు,పాండవుల బాలు, బైరి రేణుక, ఎం.డి. సర్వర్, మదాసి శ్రీకాంత్, జోరిక కిరణ్, గుర్రం రామకృష్ణ, గోలికర్ బబ్లు, వేల్పుల జగన్, తాల్లూరి యశ్వంత్, ఆకుల కుమార్, బర్ల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తను పరామర్శించిన.

## ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నల్గొండ రమేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పడమర కోటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు కీర్తిశేషులు పుట్ట మోహన్ కుమారుడైన పుట్ట రాకేష్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడనీ తెలిసి మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య బుధవారం పడమర కోటలోని వారి ఇంటికి వెళ్లి రాకేష్ ను పరామర్శించారు. చికిత్స నిమిత్తం సుమారు 40 లక్షల రూపాయల ఖర్చవుతుందని ఈ సందర్భంగా రాకేష్ కుటుంబ సభ్యులు సారయ్య కి తెలుపగా, తామంతా కుటుంబానికి అండగా ఉంటామని ఏమాత్రం అధైర్య పడద్దని సూచించారు.
నిమ్స్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి తగు చికిత్స అందించేలా చూస్తానని అలాగే చికిత్సకు అయ్యే వ్యయాన్ని గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 20 వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్,పిసిసి సభ్యులు నల్లగొండ రమేష్, అడ్వకేట్ తీగల జీవన్, ఐ ఎన్ టి యూ సి నాయకులు బైరబోయిన చంద్రమౌళి, కాంగ్రెస్ నాయకులు మురళి , నలిగంటి రాజు, బొబ్బిలి, గద్దల సంజీవ, బుర్ర విజయ్, బండి చందర్, రాజ బోయిన రాజు, గజ్జల రాము తదితరులు పాల్గొన్నారని వారు తెలిపారు.



# బక్రీద్ సందర్భంగా ఎల్కతుర్తిలో చెక్‌పోస్టులు ఏర్పాటు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**



బక్రీద్ పండుగను పురస్కరించుకుని ఎల్కతుర్తి మండలంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు ఎల్కతుర్తి సర్కిల్ లోని వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో రాంనగర్ స్టేజ్ వద్ద అలాగే పెంచికల్పేట్ క్రాస్ రోడ్ సమీపంలో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్ తెలిపారు పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు పండుగ ముగిసే వరకు ఈ చెక్‌పోస్టులు కొనసాగనున్నట్లు తెలిపారు గురువారం సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత చెక్‌పోస్టులను సందర్శించి తనిఖీలు నిర్వహించనున్నారు ఈ సందర్భంగా పోలీసులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సూచించారు పశువులను అక్రమంగా లారీలలో లేదా డీసీఎంలలో తరలించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు చెక్‌పోస్టుల వద్ద వాహనాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు కార్యక్రమంలో ఎస్సై నరసింహారావు పాల్గొన్నారు

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రూ. 76.56 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపిన బల్దియా కౌన్సిల్.







### మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం.

### 20 ఎజెండా ఆమోదం తెలిపిన కౌన్సిల్.

### పాల్గొన్న ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం బల్దియా ప్రధాన కార్యంలోని కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ 20 అంశాలకు 76.56 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయన రాజేందర్రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, హన్మకొండ కలెక్టర్ ఇంచార్జి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, కార్పొరేటర్లు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిల్ ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వరంగల్ నగరాన్ని సమగ్ర అభివృద్ధి పథంలో నడిపించామని తెలిపారు. పార్టీలకు అతీతంగా పాలకవర్గం సమష్టిగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టిందని అన్నారు.వరంగల్ ప్రజల దశాబ్దాల కల అయిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్‌కు పునాది వేయడం కీలక విజయమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నగరానికి భారీగా నిధులు మంజూరై అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.గత ఐదేళ్లలో రూ.3331 కోట్ల వ్యయంతో వేలాది అభివృద్ధి పనులు చేపట్టగా, వాటిలో చాలా పూర్తయ్యాయని తెలిపారు. స్మార్ట్ సిటీ పథకం ద్వారా ఆధునిక మౌలిక వసతులు, స్మార్ట్ రోడ్లు, జంక్షన్లు, చెరువుల సుందరీకరణ వంటి పనులు నగరానికి కొత్త రూపును తెచ్చాయని చెప్పారు. తాగునీటి సమస్యను అధిగమించి ప్రతిరోజూ నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని, పారిశుద్ధ్య రంగంలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని వెల్లడించారు.వరదల సమయంలో ప్రజలకు అండగా నిలిచి సహాయ కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో ముంపు నివారణ కోసం నాలాల అభివృద్ధి, విస్తరణకు ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు.రూ.100 కోట్ల ఎస్పీవీ నిధులతో రోడ్లు, డ్రైన్లు, బ్రిడ్జులు, చెరువుల అభివృద్ధి పనులు చేపడుతున్నామని, రూ.25 కోట్ల స్పెషల్ ఫండ్, రూ.550 కోట్ల యూఐడీఎఫ్ నిధులతో వరద నివారణ చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఖిలా వరంగల్ ఔటర్ మోటు అభివృద్ధి ద్వారా వరద ముప్పు తగ్గించనున్నామని వెల్లడించారు.వరంగల్, హనుమకొండ, కాజీపేట సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించామని, నగరాన్ని దేశ స్థాయిలో ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ సందర్భంగా సహకరించిన ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరికీ మేయర్ కృతజ్ఞతలు తెలిపారు.వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చారిత్రక ప్రాధాన్యత కలిగిన వరంగల్ నగరాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్ట్ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమైందని, ఇందుకు అవసరమైన నిధులు కూడా మంజూరయ్యాయని స్పష్టం చేశారు. నగరాభివృద్ధిలో భాగంగా ఎయిర్‌పోర్ట్, కోచ్ ఫ్యాక్టరీ, మెగా టెక్స్టైల్ పార్క్ వంటి కీలక ప్రాజెక్టులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. శానిటేషన్, తాగునీరు, పరిశుభ్రతపై +ఔవీజ ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పిస్తున్నదని చెప్పారు."మంచి పరిపాలన, మంచి మాట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తాయి. అధికారం శాశ్వతం కాదు, మంచి పేరు మాత్రం ఎప్పటికీ నిలుస్తుంది" అని ఎంపీ వ్యాఖ్యానించారు.వరంగల్‌కు ప్రత్యేక ప్రాముఖ్యత ఉందని పేర్కొంటూ వేయి స్తంభాల ఆలయ అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. కేంద్రం నుంచి రావాల్సిన హక్కుల నిధుల సాధనపై నిరంతరం కృషి చేస్తున్నామని, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ప్రత్యేక కృషితో పెండింగ్ నిధులు వి డ ు ద ల వ ు త ు న్నా య ు ని చెప్పారు.కార్పొరేటర్లు ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచిస్తూ, ప్రజాసేవ అధికారంతో మాత్రమే కాకుండా ప్రజల మధ్య ఉండటం ద్వారా సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్ సమస్యలను గుర్తించి సమన్వయంతో పరిష్కరించాలని సూచించారు.గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో హైదరాబాద్ తరువాత వరంగల్ నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.నగరానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ అంశాలపై స్పెషల్ ఆఫీసర్ పాలమండన్న , కలెక్టర్ గ ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి నగరంలోని సమస్యలను సమగ్రంగా సమీక్షించాలని కోరారు.అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ, పదవులు శాశ్వతం కావని, ప్రజల సేవే నిజమైన లక్ష్యమని అన్నారు. ప్రజా ప్రతినిధులు ఎల్లప్పుడూ ప్రజాసేవలో ముందుండాలని పేర్కొన్నారు.

వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, నగరంలోని ప్రతి ప్రాంతంలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు కచ్చితంగా పర్యవేక్షించాలని సూచించారు.అదేవిధంగా, స్పెషల్ ఆఫీసర్ పాలన ప్రారంభమవుతున్న నేపథ్యంలో దోమల నివారణకు ఫాగింగ్, పారిశుద్ధ్యం, మలినాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూగ్రేటర్ వరంగల్ నగర అభివృద్ధి విషయంలో మనందరం సమష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందని, నగరానికి సంబంధించిన ప్రతి సమస్యను ప్రాధాన్యతతో తీసుకుని, వేగంగా పరిష్కరించే దిశగా అధికారులు కట్టుబడి పనిచేయాలని అన్నారు.ముఖ్యంగా పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి కీలక ప్రాజెక్టులు సమయానికి పూర్తయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయనున్నట్లు అన్నారు.

నగరంలో ఉన్న సమస్యలను విభాగాల వారీగా గుర్తించి, వాటిపై నిరంతరం సమీక్ష నిర్వహిస్తామని, ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొనే ఇబ్బందులను తగ్గించడం మన బాధ్యతని, అధికారులు ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణ పెంచి, ప్రజలకు తక్షణ సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించడం మన ప్రధాన లక్ష్యమని, అందుకు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వరంగల్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దగలమన్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్‌లో కార్పొరేటర్లు గత ఐదేళ్ల సేవలను, అభివృద్ధి కార్యక్రమాలను, తమ అనుభవాలను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. ప్రజలతో కలసి నడిచిన ఈ ప్రయాణం వారికి మధుర జ్ఞాపకంగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ కౌన్సిల్ సమావేశంలో డిప్యూటీ మేయర్ రిజ్వాన షమీమ్ మసూద్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ బల్దియా అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు. అదేవిధంగా , డిప్యూటీ కమిషనర్లు మరియు ఇతర అధికారులు హాజరయ్యారు.

# కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ పరిశీలనలో ఉంది

### ఎంపీ వద్దిరాజు వినతికి స్పందన

### ప్రత్యుత్తరం రాసిన రైల్వే మంత్రి వైష్ణవ్

**ఖమ్మం, నీలగిరి వార్త మే 6:**

భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసే అంశం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు రాసిన లేఖలో రైల్వే డివిజన్ అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. భద్రాచలం రోడ్డు (కొత్తగూడెం) రైల్వే స్టేషన్ ఏర్పడి వందేళ్లకు చేరువవుతున్న సందర్భంగా, దాని చారిత్రక నేపధ్యాన్ని వివరిస్తూ.. కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం నుంచి కిరండోల్, మల్కాన్ గిరి, కొవ్వూరు రైల్వే లైన్లు ఏర్పడితే తెలంగాణ, ఛత్తిస్ ఘడ్, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అనుసంధానంగా ఉంటుందని ఆయన మంత్రికి వివరించారు. ఈ వినతికి స్పందించిన అశ్విని వైష్ణవ్ ఈ సూచనను రైల్వే ఉన్నతాధికారుల పరిశీలనకు పంపామని, పూర్తికాగానే తదుపరి చర్యలు చేపడతామని కేంద్రమంత్రి ఎంపీ రవిచంద్ర కు రాసిన ప్రత్యుత్తరంలో బదులిచ్చారు.



# బల్దియాలో అంతర్గా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన.

### మేయర్, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణ లో మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయం కోసం జనరల్ ఫండ్ నిధులు రూ.29 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న స్టాల్స్ తో పాటు, బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.95 లక్షల అంచనా వ్యయం తో ఇండోర్ స్టేడియం సమీపం లో నిర్మించనున్న స్విమ్మింగ్ పూల్ నిర్మాణ పనులకు లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య వరంగల్ (పశ్చిమ) శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వర్ధన్నపేట శాసన సభ్యులు కే ఆర్ నాగరాజు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లతో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ తో పాటు వివిధ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.




# 37వ డివిజన్ సీసీ రోడ్డు నిర్మాణానికి 1కోటి రూపాయల నిధులు మంజూరు.

### కౌన్సిల్ లో ధన్యవాదములు తెలిపిన కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

బుధవారం రోజు జరిగిన కౌన్సిల్ సమావేశంలో 37వ డివిజన్ లోని పడమర కోట చమన్ నుండి వీరుని గడ్డ వరకు 1కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి కౌన్సిల్ తిర్మాణం చేసినందుకు.నగర మేయర్, కమీషనర్ అధికారులకు అందరికి ధన్యవాదములు తెలిపిన 37వ డివిజన్ కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్. ఈ సందర్బంగా కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఇబ్బందికరంగా ఉన్నటువంటి సీసీ రోడ్డు నూతనంగా నిర్మించాలని ఒకటికి రెండుసార్లు చేసుకున్న దరఖాస్తుల మేరకు చివరి కౌన్సిల్లో కోటి రూపాయల ప్రత్యేక నిధులతో పడమర కొండ ఎస్సీ కాలనీ సీసీ రోడ్డు నిర్మాణం కోసం ఆమోదించినందుకు అధికారులకు ప్రజాప్రతితులు అందరికీ ముఖ్యంగా స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు చాలా సంవత్సరాలుగా గుంతల రోడ్డుతో ఇబ్బంది పడుతున్న పడమరకోట ఎస్సీ కార్పొరేషన్ లాగా ఉపయోగపడుతుందని ఈ సహకరించిన ప్రతి ఒక్కరికి కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు.



# మార్కెట్ యార్డ్ ల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు వినియోగించుకోవాలి.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**




99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం ఏనుమాముల మార్కెట్ యార్డులో రైతు వారోత్సవాలను నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా బుధవారం "రైతు వారోత్సవాలలో భాగంగా వరంగల్ (ఏనుమాముల) వ్యవసాయ మార్కెట్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొని రైతులకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పంటలు ముఖ్యంగా కాటన్ మేజ్, చిల్లి, ప్యాడి ఈ నాలుగు పంటలు తెలంగాణలో విరివిగా పడుతుందని, అట్టి పంటలను మనము మార్కెటింగ్ ద్వారా ఎక్స్పోర్ట్ చేసే అవకాశాలు చాలా ఉన్నాయని ముఖ్యంగా కాటన్ చూసినట్లయితే కాటన్ కి విదేశాల్లో విపరీతమైన ధర పలుకుతుందని, ఈ పంటను నాణ్యతగా మనం ప్యాక్ చేసేందుకు అన్ని బ్యాగులు కాకుండా ప్రత్యేక ప్యాకింగ్ లో చేసినట్లయితే మరింతగా నాణ్యత పెరుగుతుందని ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.రైతులకు మార్కెటింగ్, నిల్వ, ధరల సమాచారం, రవాణా సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు.ఈ కార్యక్రమంలో రైతులు తమ పంటలకు సరైన ధరలు పొందేందుకు మార్కెట్ యార్డ్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను ఉపయోగించుకోవాలని సూచించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఫ్రీూా) ద్వారా రైతులు మరింత లాభాలు పొందవచ్చని తెలియజేశారు.మార్కెట్‌లో ఉన్న గిడ్డంగులు, తూకం సదుపాయాలు, బ్యాంకింగ్ సేవలు, ఎఫ్‌పీవోలు, రవాణా సదుపాయాలు వంటి అంశాలపై అధికారులు వివరించారు.రైతులు తమ పంటలను నేరుగా మార్కెట్‌కు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి మార్కెటింగ్ శాఖ అదరపు సంచాలకులు ఆర్ లక్ష్మణుడు హైదరాబాదు నుంచి హాజరు కాగా,ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, అదనపు సంచాలకులు మార్కెటింగ్ హైదరాబాదు ఆర్ లక్ష్మణుడు, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి సురేఖ, లీడర్ బ్యాంక్ అధికారులు రాజు,ఉన్నత శ్రేణి కార్యదర్శి ఆర్.మల్లేశం,గ్రేట్. 2 కార్యదర్శి ఎస్.రాము, అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రియల్ వరంగల్ మాదూరి వేద ప్రకాష్, సంబంధిత అధికారులు మరియు వ్యాపారులు రైతులు పాల్గొన్నారు.

# పేదల ముంగిటకే 'ప్రజాపాలన'







- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- మే నెలాఖరుకు రెండో విడత మంజూరు
- 35 రోజుల్లోనే సాదా బైనామా సమస్యల పరిష్కారం
- రైతులకు రుణమాఫీ, మద్దతు ధరతో కొండంత అండ
- గువ్వలగూడెం ప్రజాదర్బార్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం "రాష్ట్రంలో పేదల సంక్షేమం, రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలు లేకుండా, పాలనను నేరుగా వారి గడప వద్దకే తీసుకువచ్చాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో నిర్వహించిన 'ప్రజాపాలన - ప్రజాదర్బార్' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీ రఘురాంరెడ్డి, కలెక్టర్ దివాకరతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

**- రైతు పక్షపాతి మన ప్రభుత్వం...**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతాంగం అనేక ఇబ్బందులు ఎదుర్కొందని విమర్శించారు. "నాడు వరి వేస్తే ఉరి అన్న పరిస్థితి ఉండేది. కానీ నేడు ప్రతి గింజనూ మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్నాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. ఇప్పటికే రూ.21 వేల కోట్ల రుణమాఫీతో 25 లక్షల మంది రైతులకు విముక్తి కల్పించామని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12 వేల సాయం అందిస్తున్నామని వివరించారు.

**- సొంతింటి కల సాకారం...**

ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇళ్లు లేని నిరుపేదలకు గృహ కల్పన చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పునరుద్ఘాటించారు. "ఇప్పటికే పెద్ద ఎత్తున ఇళ్లు మంజూరు చేశాం. మే నెలాఖరు నాటికి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తాం" అని ప్రకటించారు. భూ సమస్యలను 'భూ భారతి' ద్వారా ప్రక్షాళన చేస్తున్నామని, పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా దరఖాస్తులను రాబోయే 35 రోజుల్లో ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

**- మహిళా సాధికారతే లక్ష్యం...**

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని మంత్రి తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా వంటి పథకాలు పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. ప్రజాదర్బార్‌లో అందిన ప్రతి న్యాయబద్ధమైన దరఖాస్తును గరిష్టంగా మూడు నెలల వ్యవధిలో పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ రాంప్రసాద్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# హనుమకొండలో మల్టీ లెవెల్ సైంటిఫిక్ పార్కింగ్‌కు శంకుస్థాపన చేసిన.

## మంత్రి పొన్నం ప్రభాకర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ బుధవారం హనుమకొండలోని అశోక్ టాకీస్ ఎదురుగా మునిసిపల్ స్థలంలో రూ.15 కోట్ల వ్యయంతో మున్సిపల్ ఎస్పీవీ నిధులతో నిర్మించనున్న మల్టీ లెవెల్ సైంటిఫిక్ పార్కింగ్‌కు శంకుస్థాపన చేశారు. నగర మేయర్ గుండు సుధారాణి , ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నాలుగు అంతస్తులతో నిర్మించనున్న ఈ ఆధునిక పార్కింగ్‌లో ఒకేసారి సుమారు 100 కార్లు, 100 ద్విచక్ర వాహనాలను పార్క్ చేసే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. నగర ట్రాఫిక్ సమస్యకు ఇది శాశ్వత పరిష్కారంగా నిలుస్తుందని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో, నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంత్రి హనుమకొండ ఆర్టీసీ బస్ స్టేషన్‌ను సందర్శించి, అక్కడి సదుపాయాలను పరిశీలించారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బైరి లక్ష్మీ, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భాను కిరణ్ , బల్దియా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేశరాజుపల్లి లో ఉపాధి హామీ కూలీలకు మజ్జగ ప్యాకెట్లు పంపిణీ చేసిన బిజెపి మాజీ

## అధ్యక్షుడు కంకణాల ఆనందం:రామడుగు:

నీలగిరి వార్త

దేశరాజుపల్లి గ్రామ 105 బూత్ బీజేపీ మాజీ అధ్యక్షుడు కంకణాల ఆనందం ఉపాధి హామీ కూలీలకు బుధవారం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో ఉన్న వంద రోజులుగా ఉన్న పనిదినాలను వీబి జి రాంజీ(వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్)(గ్రామీణ్ పథకం కింద 125 రోజులకు పెంచడంతో గ్రామీణ కుటుంబాలకు అధిక ఆదాయం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ఇచ్చిన హామీల్లో ఆరు గ్యారంటీల్లో భాగంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లో భూమి లేని నిరుపేద కుటుంబాలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఆర్థిక సాయాన్ని ప్రకటించి. కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా గ్రామానికి ఇద్దరో ముగ్గురుకి కేవలం ఆర్ వేల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంది వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన భూమి లేని నిరుపేదలను గుర్తించి 12000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేయాలని కంకణాల ఆనందం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# రైతులను క్షోభపెడుతున్న కాంగ్రెస్ పార్టీకీ అన్నదాతల ఉసురుతాకుతుంది.

## ఎంపీ రవిచంద్ర.

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు బి ఆర్ ఏస్ ప్రముఖులతో కలిసి రైతు సంగ్రామ సదస్సుకు హాజరు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

అష్టకష్టాలలో ఉన్న అన్నదాతల ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకు గాను బీఆర్ఎస్ వరంగల్ నగరంలో బుధవారం "రైతు సంగ్రామ సదస్సు" నిర్వహించింది. మండుటెండను సైతం లెక్కచేయకుండా ఈ సదస్సుకు రైతన్నలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రైతులను క్షోభపెడుతున్న కాంగ్రెస్ పార్టీ,2 లక్షల రుణమాఫీ చేస్తాం, రైతు బంధు పెంచుతాం. పండించిన పంటకు బోనస్ ఇస్తాం, ఇలా అమలు కానీ హామీలతో రైతులను ఏవిధంగా మోసం చేశారో కాంగ్రెస్ పార్టీ అదినాయకత్వం రైతు డిక్లరేషన్ అంటూ మాయమాటలను ప్రొజక్టర్ ద్వారా రైతులకి కళ్ళకి కట్టినట్టు చూపించారు. ఈ విధంగా అన్నదాతలను మోసం చేసి అధికారం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్న ఇప్పటికి విద్యుత్, నీటి సమస్యలతో,క్షోభ పెడుతున్నాది అని ఈ సదస్సుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు,మాజీ మంత్రి కే.టీ.రామారావు అన్నారు.. ఈ సదస్సుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు తక్కళ్లపల్లి రవీందర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య,మాజీ మంత్రులు పొన్నాల



లక్ష్మయ్య,ఎర్రబెల్లి దయాకర్ రావు,రెడ్యానాయక్, వేముల ప్రశాంత్ రెడ్డి,సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ మాలోతు కవిత,మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, చల్లా ధర్మారెడ్డి,శంకర్ నాయక్, సతీష్ కుమార్, నన్నపనేని నరేందర్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు.

# అభివృద్ధికి నిధులు కేటాయించండి.

## జిల్లా కార్యదర్శి బుచ్చయ్య.

కమాన్ పూర్ నీలగిరి వార్త

పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలం బుధవారంపేట గ్రామ అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ నిధులు కేటాయించాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బుద్దార్తి బుచ్చయ్య పటేల్ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కోరారు. ఈ మేరకు ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో బస్ షెల్టర్ నిర్మాణం, వైకుంఠ రథం ఏర్పాటు, పిల్లల కోసం చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్ ఏర్పాటు, తాజ్‌వే నిర్మాణం మరియు ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు సి ఎస్ ఆర్ నిధులు కేటాయించాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు. వినతిని స్వీకరించిన రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించి, గ్రామ సమస్యలను పరిశీలించి త్వరలోనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వారివెంట గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్, వార్డ్ సభ్యులు కన్నూరి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.



# రైతులకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టం.





కమాన్ పూర్ నీలగిరి వార్త

రైతులకు మళ్లీ సేవ చేసే భాగ్యం రావడం అదృష్టం అని కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ గా మళ్లీ బాధ్యతలుస్వీకరించిన భాస్కర్ రావు అన్నారు. కమాన్ పూర్ సింగిల్ విండో చైర్మన్ గా ఇనగంటి భాస్కర్ రావు బుధవారం మళ్లీ బాధ్యతలు స్వీకరించారు. అలాగే వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లుగా ఆడువాల చంద్రయ్య, గుండేటి శ్రీమూర్తి, వరాల నర్సింగం, ఊదరి నరేష్, ముస్కుల వీరలక్ష్మి, జనగామ తార లు కూడా బాధ్యతలు స్వీకరించారు. గత సంవత్సరం 19 న సింగిల్ విండో పాలక వర్గాలను రద్దు చేసి పర్సన్ ఇంచార్జను నికోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు పాత సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు సీ. ఈ. వో తిమ్మరాజు సంతోష్ కుమార్ సమక్షంలో రిజిస్టర్ లో సంతకాలు చేసి బాధ్యతలు చేపట్టారు. రబీ సీజన్ లో రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణ చేయడం జరుతుందన్నారు. అనంతరం చైర్మన్ బాస్కర్ రావు,వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్లకు సింగిల్ విండో కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది శాలువాలు కప్పి ఆత్మీయ సత్కారం చేశారు.